



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 38 | ది. 9-5-2026 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 38 | Date : 9-5-2026 | Saturday | Pages : 8 | Rs.1/- |


# ఇళ్లు కట్టాలి... ఇళ్ల స్థలాలు ఇవ్వాలి... క్రమబద్ధీకరించాలి

- ప్రజలకు విద్య, వైద్యం, విద్యుత్ భారాలు తగ్గాలి
- జాతీయ, అంతర్జాతీయ విధ్యకు పావల వడ్డీ రుణాలు
- ఎస్సీలకు కలిగే ప్రయోజనాలన్నీ బుడగజంగాలకు కల్పించండి
- రూరల్ ఆటోనగర్‌ల ఏర్పాటుపై దృష్టి సారించండి
- అరకు కాఫీకి గ్లోబల్ బ్రాండ్ రావాలి
- పేదల సంక్షేమం కోసమే సమీక్షలు... సమావేశాలు
- 7వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు




**అమరావతి,మే 8 (వార్తాప్రభ) :** సంతృప్త స్థాయిలో అందరికీ ఇళ్లు ఇవ్వాలని... అవసరమైన వారికి ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి క్రమబద్ధీకరించడం వంటి అంశాలపై ప్రభుత్వ యంత్రాంగం ఫోకస్ పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. 2027 చివరి నాటికి రీ-సర్వే పూర్తి చేయడంతోపాటు... 22ఏ భూముల సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. 7వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో భాగంగా రెండో రోజున సీఎం చంద్రబాబు సంక్షేమ శాఖలు, రెవెన్యూ, హౌసింగ్, సమ్మర్ యాక్షన్ ప్లాన్ వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఆగస్టు 15లోగా 2.50 లక్షల ఇళ్లకు సామూహిక గృహ ప్రవేశాలు జరగాలి. డిసెంబర్ నాటికల్లా మరో 2.38 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. 2027 డిసెంబర్ నాటికి మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం. 2 లక్షల మందికి ఇంటి జాగాలు అవసరం అవుతాయని అంచనా. 3 సెంట్లు గ్రామాల్లో, 2 సెంట్లు అర్బన్ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సి ఉంది. లబ్ధిదారులు అంగీకరిస్తే... ప్రస్తుతం ఉన్న వారికి అదే లే అవుట్లల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వండి. ఇబ్బందులు లేని చోట భూసేకరణ, సమీకరణతో ఇళ్ల స్థలాలు ఇవ్వండి. ప్రభుత్వ భూములు, కొండ ప్రాంతాల్లో నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించాలి. ఇళ్ల క్రమబద్ధీకరణలో ఏమైనా ఇబ్బందులు వస్తే కెబినెట్ కు పంపాలి... మేం ఆమోదిస్తాం. ఇళ్ల క్రమబద్ధీకరణ పూర్తి చేయగలిగితే... విజయవాడలో 60 వేల మందికి, విశాఖలో 30 వేల మందికి లబ్ధి చేకూరుతుంది. గుంటూరులో 22ఏ భూముల సమస్యలను పరిష్కరించాలి. వచ్చే కలెక్టర్ల సమావేశంలోగా 22ఏ పెండింగ్ ఉండకూడదు. భూవివాదాల్లో అతిపెద్ద లిటిగెంట్ రెవెన్యూ విభాగమే. 4 లక్షలకు పైగా భూవివాదాల కేసులు పెండింగులో ఉన్నాయి. ఖాళీగా ఉన్న డీఆర్వోలు, ఆర్డీవోల స్థానాలకు త్వరలో పోస్టింగ్స్ ఇస్తాం. జిల్లా కార్యాలయాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపడదాం. రీసర్వే ప్రక్రియను 2027 మార్చిలోగా పూర్తి చేయాలి... పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా జారీ కావాలి."అని సీఎం ఆదేశించారు.

**కమిషన్ నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు..**

"బుడగ జంగాలను ఎస్సీల్లో చేర్చాలనే డిమాండ్ ఉంది... దీనిపై కేంద్రంతో మాట్లాడతాం. కేంద్రం నుంచి అనుమతులు వచ్చేలోపు ఉద్యోగాలు మినహా ఎస్సీలకు వర్తింప చేసే ప్రతి ప్రయోజనాన్ని బుడగజంగాలకు వర్తింప చేయాలి. రాష్ట్రంలో బీసీ కులాల వెనుకబాటుతనంపై అధ్యయనం చేయడానికి ఓ ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేశాం. కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల్లో తగిన రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు చేపడతాం. బీసీ హాస్టళ్లల్లో ఆర్వో యూనిట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం... హాస్టళ్లకు మరమ్మత్తులు చేపట్టాం. ముస్లిం జనాభా ఉన్న చోట 175 నియోజకవర్గాల్లోనూ రూరల్ ఆటోనగర్ లు ఏర్పాటు చేస్తే ఓ పారిశ్రామిక వాడ సిద్ధం అవుతుంది. వక్ఫ్ బోర్డు స్థలాల్లో ఈ పారిశ్రామికవాడలను మైనారిటీల కోసమే ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలి... జీవనోపాధి హబ్‌లుగా వీటిని అభివృద్ధి చేయాలి. జలధార, పశుగ్రాసం సహా వివిధ కార్యక్రమాలను కేంద్ర పథకాలతో ఇంటిగ్రేట్ చేసి అమలు చేయాలి. ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేలా అధికారులు కృషి చేయాలి. విద్య, వైద్యం, విద్యుత్ ఖర్చుల నుంచి ప్రజలకు ఊరట కలిగించేలా అధికారులు చొరవ చూపాలి. ప్రభుత్వ పథకాలు.. ప్రభుత్వ చేపట్టే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రజలకు లబ్ధి కలుగుతుందనే అవగాహన పెంచాలి. కలెక్టర్ల సమావేశాలు... సమీక్షలు... గంటల తరబడి మీటింగులు అన్నీ ప్రజల కోసమేననే అంశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. పేద, మధ్య తరగతి, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది. విద్య, వైద్యం, సామాజిక అభివృద్ధి విషయాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాం. ఎన్ఐటీ, ఐఐఎం, ఐఐటీ లాంటి ప్రఖ్యాత సంస్థల్లో బడుగులకు, పేదలకు సీట్లు దక్కించుకునేలా పని చేయాలి. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు అందరికీ సమన్యాయం జరగాలి.

# హైకోర్టు జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ పదవీ విరమణ వీడ్కోలు





**అమరావతి,మే 8 (వార్తాప్రభ) :** హైకోర్టు న్యాయమూర్తి గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ కు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ ఆధ్వర్యంలో ఫుల్ బెంచ్ ఘన వీడ్కోలు పలికారు. హైకోర్టు న్యాయమూర్తి గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ పదవీ విరమణ చేయనున్న సందర్భాన్ని పురస్కరించుకుని వీడ్కోలు కార్యక్రమం హై కోర్టు మొదటి కోర్టు హాల్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ మాట్లాడుతూ జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ నిబద్ధత కలిగిన జడ్జి అని కొనియాడారు. జస్టిస్ జి.రామకృష్ణ ప్రసాద్ ప్రకాశం జిల్లాలోని కారంచేడులో జి.గాంధీ చౌదరి,విజయలక్ష్మీ దంపతులకు మే 28, 1964లో జన్మించారని, ప్రాథమిక విద్యాభ్యాసంను కారంచేడులో ఆపై గుంటూరులోని లొయోలా పబ్లిక్ స్కూల్లో పూర్తి చేసి, గుంటూరులోని ఏసీ కాలేజీలో ఎల్ ఎల్ బి పూర్తి చేసి 1991లో బార్ కౌన్సిల్ లో సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. గుంటూరులోని న్యాయ కళాశాలలో న్యాయశాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తూ సుప్రింకోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించారని తెలిపారు. ఫిబ్రవరి 14, 2022న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియామకం అయ్యారన్నారు. అనంతరం అడిషినల్ సోలిసిటర్ జనరల్ చల్లా ధనుంజయ్, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్,ఏపీ హైకోర్టు బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ ప్రభునాథ్,బార్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ఛైర్మన్ ధ్వారకానాథ్ రెడ్డిలు జస్టిస్ జి.రామృష్ణ ప్రసాద్ కు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం జస్టిస్ జి.రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తన విద్యార్థి దశ నుండి న్యాయవాదిగా, న్యాయమూర్తిగా ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి ప్రతి దశలోనూ ఉత్తమ సలహాలు అందించిన పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, అడిషినల్ అడ్వకేట్ జనరల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, పలువురు న్యాయవాదులు జస్టిస్ జి. రామకృష్ణ ప్రసాద్ కు అభినందనలు తెలిపారు.

# ఏపియుడబ్ల్యుజెకి హైకోర్టులో చుక్కెదురు

- నీటి, ఆస్తిపన్ను బకాయిలపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేం
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని పార్టీగా చేర్చండి
- జర్నలిస్టులకిస్తున్న రాయితిలపై సమగ్ర వివరాలు ఇవ్వండి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి హైకోర్టు ఆదేశాలు
- సుప్రీం ఉత్తర్వులను నొక్కి వక్కాణించిన హైకోర్టు
- నీటిపన్ను బకాయిలు 4,25,300 రూపాయలన్న కార్పొరేషన్
- ఆస్తిపన్ను బకాయిలు 2,29,681 చెల్లించాలన్న కార్పొరేషన్
- బకాయిలన్నీ చెల్లించామంటూ బుకాయిస్తున్న ఏపియుడబ్ల్యుజే నేత
- బకాయిలుంటే చట్ట ప్రకారం వసూళ్ళు చేయమన్న హైకోర్టు
- ఈ కేసులో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేసిన కస్తాల నమ్మయ్య




**విజయవాడ,మే 8 (వార్తాప్రభ) :** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన నీటిపన్ను, ఆస్తిపన్ను బకాయిలు చెల్లింపులపై ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఎపియుడబ్ల్యుజె) కు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో చుక్కెదురైంది. విజయవాడ ప్రెస్‌క్లబ్‌కు సంబంధించి నీటిపన్ను బకాయిలు 4,25,300 రూపాయలు చెల్లింపులపై సీనియర్ జర్నలిస్టు కస్తాల నమ్మయ్య ఫిర్యాదు మేరకు విజయవాడ ప్రెస్‌క్లబ్‌కు,ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్‌కు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నోటీసులు జారీ చేశారు. అలాగే ఆస్తిపన్ను విషయంలో కూడా సంబందం లేని జి.ఓను చూపించి 1996 నుండి ఇప్పటివరకు విజయవాడ కార్పొరేషన్ నుండి మినహాయింపులు పొందుతున్నారు. దీనిపై కూడా రెండు సంవత్సరాలుగా సీనియర్ జర్నలిస్టు కస్తాల నమ్మయ్య పోరుబాట సాగించారు. ఈ క్రమంలో ఏపియుడబ్ల్యుజె నేతలు చూపిస్తున్న జి.ఓలోని డొల్లతనం బయటపడింది. విజయవాడ ప్రెస్‌క్లబ్ చూపిస్తున్న జి.ఓలోని ఆస్తిపన్ను మినహాయింపుకు వర్తించదంటూ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కార్పొరేషన్ నిబంధనల ప్రకారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌కు ఆస్తిపన్ను విధించారు. నిబంధనల ప్రకారం రెండున్నర సంవత్సరాల ఆస్తిబకాయిల క్రింద 2,29,681 రూపాయలు చెల్లించాలని విజయవాడ ప్రెస్‌క్లబ్‌కు , ఏపియుడబ్ల్యుజెకు నోటీసులు కూడా పంపించారు. కాగా ఆస్తి, నీటి పన్నుల నుండి బయటపడేందుకు ఎపియుడబ్ల్యుజె ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించింది. విజయవాడ ప్రెస్‌క్లబ్, ఏపియుడబ్ల్యుజె తరఫున అర్బన్ యూనిట్ అధ్యక్షులు చావా రవి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జర్నలిస్టులు అణగారిన వర్గాలుకు చెందిన వారు కాదని, అందువల్ల రాష్ట్రం నుండి ఎటువంటి రాయితీలు లేదా ప్రయోజనాలు పొందడానికి అర్హులు కాదంటూ హైకోర్టు స్పష్టం చేసింది. అలాగే 2024లో సుప్రీంకోర్టు దీనిపై ఇచ్చిన జడ్జిమెంట్‌ను కూడా ఈ సందర్భంగా ఉదహరించింది. అంతే గాకుండా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కూడా ఈ కేసులో హైకోర్టు పార్టీగా చేర్చింజ ర్నలిస్టుల కిస్తున్న రాయితీలు, ప్రయోజనాలతో పాటు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన బకాయిలపై రెండు వరాలోయల సమగ్ర నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది. నీటిపన్ను, ఆస్తిపన్ను బకాయిలు విజయవాడ ప్రెస్‌క్లబ్, ఎపియుడబ్ల్యుజె నేతలు చెల్లించినట్లు చెబుతున్నారని ఇందులో నిజానిజాలు నిర్ధారించాలని కూడా హైకోర్టు ఆదేశించింది. బకాయిలు పూర్తిగా చెల్లిస్తే వారి జోలికి వెళ్ళవద్దని, లేని పక్షంలో బకాయిల రికవరీ కోసం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసులో సీనియర్ జర్నలిస్టు కస్తాల నమ్మయ్య ఇంప్లీడు పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో దాఖలు చేశారు. సీనియర్ న్యాయవాది నాగేంద్రరెడ్డి ద్వారా ఈ పిటిషన్ దాఖలు చేశారు. త్వరలో విచారణకు ఈ పిటిషన్ రానున్నది.





మహారాజశ్రీ విజయవాడ
13వ జిల్లా జడ్జి కోర్టులో
E.A : 6/2023
EP : 63/2012
O.S. No.3/2005

Between :
బెల్లంకొండ నరసింహారావు
------పిటీషనర్
మరియు
కొల్లి శివకుమార్
------రెస్పాండెంట్

To
కొల్లి శివకుమార్
తండ్రి లేటు చంద్రశేఖర్‌రావు
Shop No.68, D.N. 11-49-306,
1st floor, Hindustan Jewellery
Market, Sivalayam Street,
Vijayawada

పై నెంబర్ EA No : 6/2023 రూలో రెస్పాండెంట్‌కు నోటీస్ నిమిత్తం ది.22-6-2026 తేదీకి వాయిదా వేసినారు. సదరు రెస్పాండెంట్‌కు ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో పై వాయిదా రోజు పై కోర్టులో ఉదయం 10.30 నిమిషములకు హాజరై తెలుపుకోవలెను. లేనిచో పరోక్షమునందు తీర్మానించబడును.

ఇట్లు
పి. శేషుమోహన్
పిటీషనర్ తరపున అడ్వకేట్
గవర్నర్ పేట, విజయవాడ


# గవర్నర్ ను కలిసిన విజయ్... రేపు ఉదయం 11 గంటలకు సీఎంగా ప్రమాణ స్వీకారం!

## తమిళనాడు ప్రభుత్వ ఏర్పాటుపై వీడిన ఉత్కంఠ



**న్యూఢిల్లీ, మే 8 (వార్తాప్రభ) :** తమిళనాడు రాజకీయాల్లో కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. నటుడి నుంచి రాజకీయ నేతగా మారిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ ముఖ్యమంత్రి పీఠం ఎక్కేందుకు మార్గం సుగమమైంది. చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో రేపు ఉదయం 11 గంటలకు ఆయన సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సాయంత్రం విజయ్ లోక్ భవన్ కు వెళ్లి గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్‌తో భేటీ అయ్యారు. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల మద్దతు తమకుందని గవర్నర్‌కు ఆధారాలతో సహా వివరించారు. ఈ మేరకు ఆయా పార్టీల మద్దతు లేఖలను గవర్నర్ కు అందించారు. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్‌ను ఆహ్వానించేందుకు గవర్నర్ సమ్మతి తెలిపారు. అంతకుముందు విజయ్ చేసిన విజ్ఞప్తులను, తగిన సంఖ్యాబలం లేదనే కారణంతో గవర్నర్ తిరస్కరించిన విషయం తెలిసిందే. విజయ్‌ను అధికారానికి దూరం చేసేందుకు, దశాబ్దాల వైరం మరచి డీఎంకే, అన్నాడీఎంకే ఏకమవుతాయనే ప్రచారం జోరుగా సాగింది. అయితే, తాజా పరిణామాలతో ఆ ఊహాగానాలకు తెరపడింది. కాంగ్రెస్, వీసీకే, సీపీఐ, సీపీఎం మద్దతుతో విజయ్ టీవీకే పార్టీ మ్యాజిక్ ఫిగర్ ను అందుకుంది.


## CHANGE OF SURNAME

I, KANTIMAHANTHI MADHURI (Old Name) W/o. NAGA MOHANA RAO , R/o. D.No.15/272/1, Dasari Street , Machilipatnam, Krishna District , Have Changed My Name to KROVVIDI MADHURI (New Name) Hereafter my name willbe known as KROVVIDI MADHURI for all purposes.

# నాన్ ఆక్వా జోన్ లో అడ్డగోలుగా తవ్వేస్తున్నారు...!

● కవులూరు లో రొయ్యలు, చేపల చెరువులుగా మారుతున్న పచ్చటి పొలాలు ● పోలవరం కాలువ నుంచి నీటిని రొయ్యలు, చేపల చెరువులకు నేరుగా మళ్ళిస్తున్న వైనం ● అధికారులను మచ్చిక చేసుకొని అక్రమ వ్యాపారం ● నిబంధనలు తుంగలో తొక్కినా...పట్టించుకోని రెవిన్యూ, మత్స్యశాఖ అధికారులు ● రొయ్యలు, చేపల చెరువులతో పక్కనున్న పంటపొలాలకు పొంచివున్న ప్రమాదం ● అనుమతులు లేని చేపల చెరువులపై ● జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలంటున్న రైతులు


పోలవరం కాలువ నీటిని మోటార్ల ద్వారా చేపల చెరువు మళ్ళిస్తున్న దృశ్యం

**ఆ ఏరియాలు నాన్ ఆక్వా జోన్.అయినప్పటికీ కొందరు వ్యాపారులు ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వరి పంటపొలాలను కొందరు లీజ్ కు తీసుకొని రొయ్యలు, చేపల చెరువులు తవ్వుతున్నారు. రొయ్యలు, చేపలు సాగుచేసేందుకు ఈ చెరువు లకు అవసరమైన నీటిని పక్కనే ఉన్న ఇరిగేషన్ చెరువులు, సాగునీటి కాలువలు, పోలవరం కాలువ నుంచి మళ్లిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ భూముల మధ్యలో అక్రమంగా చెరువులు తవ్వించి రొయ్యలు, చేపలు సాగుచేస్తున్నారు.ఫలితంగా భూగర్భ జలాలు కలుషితమై వ్యవసాయ భూములు సారాన్ని కోల్పోయి ఆహార పంటలు పండించే రైతులు నష్టపోతున్నారు.అక్రమంగా సాగు చేపడుతున్నా.....నివారించకుండా సంబంధిత రెవిన్యూ, మత్స్య శాఖ, ఇరిగేషన్ అధికారులు మిన్నకుండిపోతున్నారు.**

**వివరాలలోకెళితే.......**

**జి.కొండూరు,మే 8 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గంలోని మైలవరం, రెడ్డిగూడెం జి.కొండూరు మండలాలు ఆక్వా జోన్ కానప్పటికీ కొంతమంది వ్యాపారులు వ్యవసాయ భూముల ను లీజుకు తీసుకొని ఆ భూములలో ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధం గా అక్రమంగా అడ్డగోలుగా చేపలు, రొయ్యల చెరువులు తవ్వుతున్నారు.అడ్డుకోవాల్సిన అధికారులు పచ్చ నోట్లు పుచ్చుకొని నోరు మెదపడం లేదని స్థానిక రైతులు ఆరోపిస్తున్నా రు. అనుమతులు లేకుండా, నిబంధనలు గాలికి వదిలేసి యదేచ్ఛగా చేపల చెరువులు తవ్వుతు న్నారని ఫిర్యాదు చేసినా రెవిన్యూ, మత్స్య శాఖ కార్యాలయాల నుంచి అధికారులు కాలు కదపటం లేదు. ఫలితంగా ఈ మండలాల్లో భారీగా చేపలు,రొయ్యల చెరువులు వెలుస్తున్నాయి. రొయ్యలు, చేపల చెరువులను తవ్వే మాఫియా ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.ఈ వ్యవహారం తమ కళ్ళ ఎదుటే జరుగుతున్నా రెవిన్యూ,మత్స్య శాఖ,ఇరిగేషన్ శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. వ్యవసాయ భూములను భూ బదలాయింపు (ల్యాండ్ కన్వర్షన్) లేకుండా ఎవరిష్టమొచ్చినట్లు వాళ్ళు పంట పొలాలను రొయ్యలు,చేపల చెరువులు అంటూ తవ్వుకుంటూ పోతుంటే పక్కనున్న మా పంట పొలాలు సారం కోల్పోతున్నాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు.అక్రమంగా రొయ్యలు, చేపలు చెరువులు తువ్వే వారికి క్షేత్రస్థాయిలో రెవెన్యూ,మత్స్య శాఖల్లో పలువురు ఉద్యోగులు అండగా నిలుస్తున్నారన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.

**జి.కొండూరు మండలంలో :** ముఖ్యంగా జి.కొండూరు మండల పరిధిలో అత్యధికంగా 250 ఎకరాల్లో 70 చెరువులను పైగా తవ్వారు. వీటిలో ఒక్క కవులూరు గ్రామం లోనే 175 ఎకరాల


పోలవరం కట్ట పక్కన కొత్తగా చేపల చెరువు తవ్వుతున్న దృశ్యం


పోలవరం కాలువ కట్టకు అనుకొని కొత్తగా తొవ్విన చేపల చెరువు

విస్తీర్ణంలో 45 చెరువులు ఉన్నాయి.ఈ గ్రామంలో ఎలాంటి అనుమ తులు లేకుండా కొత్తగా చేపలు,రొయ్యల చెరువులు తవ్వుతున్నారు. ఈ చెరువులు తవ్వకం వల్ల మిగిలిన సాగు భూములు కూడా ముంపుకు గురవుతున్నాయి. కవులూరు గ్రామానికి చెందిన తారకరామా ఎడమ,కుడి కాలువలు, బుడమేరు వాగు, పోలవరం కాలువ నీటినే ఈ చెరువులకు వినియోగిస్తున్నారు.దీనిపై ఆ గ్రామ రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.ఏటా 20 బస్తాలు పండే వరి పొలాలను చేపల చెరువు లకు లీజుకి ఇస్తున్నారని, దీనివల్ల గ్రామంలో వ్యవసాయ పనులు తగ్గిపోతున్నాయని గ్రామ స్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల కవులూరు వద్ద పోలవరం కాలువ కట్ట కు ఆనుకొని అనుమతులు లేకుండా సుమారు 8 ఎకరాలలో కొత్తగా చేపల చెరువులు తవ్వారు. ఈ చెరువులను మోటార్ల ద్వారా పోలవరం కాలువలో నీటిని నింపి చేపలు వేసి సాగుచేస్తు న్నారు.అలాగే మండలంలోని వెల్లటూరు కుంటముక్కల లింక్ రోడ్డు పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా రొయ్యలు, చేపల చెరువులు సాగవుతున్నాయి.

**మైలవరం మండలంలో:** మైలవరం మండల పరిధిలో సుమారు 200 ఎకరాలలో 60కి పైగా చెరువులు తవ్వారు.ఇవి అధికారికంగా ఉన్న లెక్కలు మాత్రమే.ఇంకా అనధికారికంగా ఉన్న రొయ్యలు, చేపల చెరువు ల లెక్క తేల్చాల్సి ఉంది. మైలవరం, వెల్వడం, గణపవరం, కీర్తిరాయునిగూడెం, చంద్రాల, తోలుకోడు ఇలా అనేక గ్రామాలలో అనుమతు లు లేకుండా తవ్విన చెరువులు ఉన్నాయి. కొంతమంది అక్రమ మార్గంలో కొన్ని శాఖల నుంచి ఎన్ ఓ సి లు తీసుకొని చెరువులు తవ్వారని ఆయా గ్రామాలలో రైతులు ఆరోపిస్తు న్నారు.

**క్షేత్రస్థాయి పరిశీలన, అనుమతులు తప్పనిసరి:** చెరువు


చేపల చెరువుల్లో చికెన్ వ్యర్థాలు

తవ్వకానికి వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పర్యావరణానికి, భూగర్భ జలాలకు హాని కలిగించవని, పంట భూములకు ఎటువంటి నష్టం కలగదనే నిర్ధరించుకున్నాకే అనుమతి ఇవ్వాలి. చెరువుల అనుమతుల మంజూరు సమయంలో మురుగునీటి పారుదలకు తప్పనిసరిగా మార్గం ఉండేలా చూడాలి అవేమి లేకుండా ఇష్టాను రీతిగా చెరువులను తవ్వుతున్నారు. చెరువు తవ్వాలంటే మొదట అది పంట పండని భూమిగా వ్యవసాయ శాఖ నిర్ధరించాలి. చెరువుకు ఇన్లెట్, అవుట్లెట్ సౌకర్యం ఉందని జలవనరుల శాఖ ధ్రువీకరించాలి.సమీప రైతులకు ఎలాంటి అభ్యంతరాలు లేవని రెవెన్యూ శాఖ నిర్ధారించా లి.వీటితో పాటు ప్రత్యేక మండల స్థాయి కమిటీ చెరువు తవ్వకాన్ని పరిశీలించి,జిల్లా కమిటీకి సిఫార్సు చేయాలి. జిల్లా కమిటీ అభ్యర్థనను పరిశీలించిన తర్వాత ఛైర్మన్ గా ఉన్న కలెక్టర్ నుంచి తుది అనుమతి లభిస్తుంది.కాని ఇవేమి చేయకుండా కొందరు వ్యవసాయ భూములను లీజుకు తీసుకొని చెరువులు తవేస్తున్నారు.

**ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇస్తున్న కిందిస్థాయి సిబ్బంది:** అనుమతులు లేకుండా రొయ్యలు,చేపల చెరువులు తవ్వుతున్నారని,వీటివల్ల తమ పంట పొలాలు దెబ్బతింటున్నాయని బాధిత రైతులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే ఆయా శాఖల సిబ్బంది మాత్రం అధికారులకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు.చెరువులు తవ్వడం లేదని, పాత చెరువులనే తవ్వి కట్టలు సరిచేసు కుంటున్నారని అధికారులకు చెబుతున్నట్లు సమాచారం.ఇప్పటికైనా సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పందించి అనుమతులు లేని నిబంధనలకు విరుద్ధంగా చెరువుల తవ్వకాలను నిలిపివేయాలని రైతులు కోరుతున్నారు.

## నందమూరు లో ప్రజాదర్బార్.. అర్జీలు స్వీకరించిన కాగిత



**పెడన,మే 8 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం నందమూరు గ్రామంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో శుక్రవారం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల్లో వేసవికాలంలో తాగు నీటి సమస్య, రెవిన్యూ సమస్యలు తదితర అంశాలపై ప్రజలు నుండి వినతులును స్వీకరిం చారు ప్రజలు ఇస్తున్న వినతులపై అధికారులు నిర్లక్ష్యం చేయకుండా, ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేలా జవాబుదారీతనం ఉండటం ముఖ్యమని ఈ సందర్భంగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నగేష్ సలపాటి ప్రసాద్ తాసిల్దార్ కూనపురెడ్డి అనిల్ నీటి సంఘం అధ్యక్షుడు పరసా నాగరాజు పంచాయతీ కార్యదర్శి కొల్లిపర జానకి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి నాయకులు తప్పు చేస్తే చర్య తీసుకోవాల్సింది ఎమ్మార్వో పై కాదు

**-జిల్లా బిజెపి సీనియర్ నాయకులు ఎన్ సూరిబాబు**



**విస్సన్నపేట ,మే 8 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర గ్రామంలో రైతుల మధ్య ధాన్యం కొనుగోలు సమస్యకు టిడిపి నాయకులు తప్పు చేస్తున్నారు అని చెప్పిన శాసనసభ్యులు సస్పెండ్ చర్యలు తీసుకుంటే నాయకులపై తీసుకోవాలి గానీ ఎమ్మార్వో పై కాదన్న బిజెపి జిల్లా సీనియర్ నాయకులు సూరిబాబు. మరిన్ని వివరాలలోకి వెళితే కలగర గ్రామంలో రైతులు ధాన్యం ప్రభుత్వం కొనవలసి ఉన్న సకాలంలో కొనటం లేదని సంచులు ఇవ్వడం లేదని చిన్న సన్నకారు రైతులు ధర్నా చేయడం జరిగింది. సమాచారం తెలుసుకున్న శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు వచ్చిన సమయంలో కొందరికి తొత్తులుగా అధికారులు పనిచేస్తున్నారని ఎమ్మార్వో ని సస్పెండ్ చేయాలని అనడంతో సూరిబాబు మాట్లాడుతూ నాయకులు తప్పు చేస్తే టిడిపి పార్టీ నుండి సస్పెండ్ చేయాలి కానీ ఎమ్మార్వో అనటం కరెక్ట్ కాదన్నారు.

## రక్తహీనత పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి..

**-ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటేశ్వరమ్మ**



**పెడన,మే 8 (వార్తాప్రభ) :** రక్తహీనత (ఎనీమియ) పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసిడిఎస్) బంటుమిల్లి ప్రాజెక్టు పరిధిలోని నందమూరు సెక్టార్ సూపర్వైజర్ గోపి వెంకటేశ్వరమ్మ చెప్పారు. పెడన మండలం కాకర్లమూడి గ్రామంలో శుక్రవారం నాడు కిశోరి వికాసం అవగాహన సదస్సు జరిగింది. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో వేసవి సెలవుల శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న దానిలో భాగంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకొనాలని సూచించారు. రక్తహీనత రాకుండా పోషకాహారాన్ని తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు విజయలక్ష్మి వై వి ఎన్ లక్ష్మీ కిశోరి బాలికలు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది ఎమ్మెల్యే కొలికపూడి



**తిరువూరు,మే 8 (వార్తాప్రభ) :** తిరువూరు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో 2025 - 26 సంవత్సరంలో గవర్నమెంట్ పాఠశాలల్లో పదవ తరగతిలో 600 మార్కులు గాని 500 పై మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆయన ఆయన 500 పైగా మార్పు సాధించిన విద్యార్థిని విద్యార్థు లను వారి తల్లిదండ్రులను డివిజన్ విద్యాశాఖ అధికారి శ్యామ్ సుందర్ తో కలిసి ఘనంగా సత్కరించి సన్మానించి అభినందించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మేము చదువుకునే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు ఉండేవి కావు ఈరోజు ప్రభుత్వం మీరు చదువుకోటానికి ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించింది విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషిత ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పించారు దేశంలోనే మన రాష్ట్రంలో విద్యాశాఖ నెంబర్ వన్ స్థానం సాధించింది కనుక ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత శిఖరాలను గ్రహించాలని ఎమ్మెల్యే విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు

## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీదేవి



**నందిగామ/చందర్లపాడు,మే 8 (వార్తాప్రభ) :** చందర్లపాడు మండల పరిధిలోని తుర్లపాడు గ్రామం అంగన్వాడి 2 సెంటర్ ను శుక్రవారం సందర్శించిన ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి కిషోర్ బాలబాలికలకు రక్తహీనత గురించి వివరించారు.ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ గోర్లు చెంచా ఆకారంలో ఉండటం,చర్మం పాలిపోవడం,ఊరికే ఆయాసం రావడం, త్వరగా అలిసిపోవడం, నీరసంగా ఉండడంగుండె వేగంగా కొట్టుకోవడం, తల తిరగటం,డిప్రెషన్ వంటి తదితర లక్షణా లు ఎనిమియకు సంబంధించినవేని శ్రీదేవి తెలియజేశారు.ఐరన్ ఎక్కు వగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వలన ఎనిమియాను ఎదుర్కోగల మని శ్రీదేవి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అరుణకుమారి, వెంకటనరసమ్మ,శారద, విజయలక్ష్మి సుకీర్తి తదితరులు పాల్గొన్నారు.

## అలా మొదలై ఇలా తీరం దాటిన కలగర రాజకీయ తుఫాన్





**విస్సన్నపేట,మే 8 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో కలగర గ్రామంలో సన్నా చిన్న కారు రైతులకు వాళ్ల ఆరు కాలం చెమటోడ్చి పండించిన వరి పంట ప్రభుత్వం గిట్టుబాటు ధరకు కొనాలని తమకు సంచులు అందనీయటం లేదని గ్రామంలోకి వచ్చిన ధాన్యం లారీ ముందు ధర్నాకు దిగారు. ప్రభుత్వపరంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు జరగవలసి ఉండగా జాబితాలో ఉన్న పేర్లు ప్రకారం సంచులు అందజేయడం లేదని నలుగురు టిడిపి నాయకులు చెప్పిన పేర్లకు సంచులిస్తున్నారని వర్షాలు వస్తే తమ పరిస్థితి ఏమిటి అని తమ కుటుంబాలు కల్లాలలో ఉన్న ధాన్యం వర్షం వల్ల తడిస్తే నష్టపోతామని ఆగ్రహం చెందిన రైతులు గ్రామం నుండి ధాన్యం తీసుకు వెళుతున్న లారీని అడ్డగించారు. సమాచారం తెలుసుకున్న వ్యవసాయ శాఖ అధికారి జి రాజ్యలక్ష్మి రైతులను కలిశారు. వ్యవసాయ శాఖ అనుబంధం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమెతోపాటు మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, ఎంపీడీవో చిన్న రాట్నాలు, ఎస్ ఐ అర్జునరాజు, డిప్యూటీ ఎంపీడీవో శివ కుమార్ డిటి నాగరాజు ఏఈఓ ఉష తదితరులు పాల్గొన్నారు. అధికారులు అందరూ రాకముందు రెండు వర్గాలుగా రైతులు వాదోపవాదాలు చేసుకోవడం జరిగింది మండల తాసిల్దార్ వాస్తవ పరిస్థితులపై క్రింది స్థాయి ఉద్యోగులను ప్రశ్నించగా స్థానిక నాయకులు ఇవ్వమన్న వారికి సంచులిస్తున్నామని చెప్పడంతో అలా ఎలా ఇస్తారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల నుండి గ్రౌండ్ లెవెల్ పరిస్థితులను తెలుసుకుంటున్న సమయంలో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు సచివాలయ ప్రాంగణానికి రావడంతో అన్ని కెమెరాలతో పాటు మీడియా మిత్రులు అధికారులు ఆయన వద్దకు రావడం జరిగింది రైతులు ప్రాథమిక స్థాయి నుండి పడుతున్న ఇబ్బందులను దీనికి గల కారణాలు వ్యవసాయ శాఖ సిబ్బందిని అడిగినప్పుడు పలువురు పేర్లు చెప్పి సంచులు అందించినట్లు చెప్పటంతో ఎమ్మెల్యే రైతులకు అందవలసిన సంచులను నాయకులకు ఇవ్వటమేమిటిని ఒక్కొక్క లారీ లోడుకు లక్ష రూపాయలు చొప్పున బ్రోకరేజ్ ద్వారా వారు సంపాదించుకుం టున్నారని అధికారులు వారికి తొత్తులుగా పనిచేస్తున్నారని మండల రెవెన్యూ అధికారిని సస్పెండ్ చేయాలని స్థానిక ప్రాంతం నుండి వెళ్లిపోవాలని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. అదే సమయంలో మండల తాసిల్దార్ మాట్లాడుతూ తాను సమస్యను పరిష్కరించడానికి వచ్చానని సంచుల పంపిణీ విషయంలో తనకేమీ సంబంధం లేదని ఆమె వివరణ ఇచ్చారు.

## కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం "గోదారి గట్టు పైన"




**(వార్తా ప్రభ సినిమా)** దర్శకుడు సుభాష్ చంద్ర, నిర్మాత అభినయ్, హీరో సుమంత్ ప్రభాస్, హీరోయిన్ నిధి , జగపతిబాబు, లైలా కాంబినేషన్లో గురువారం క్యాపిటల్ సినిమాస్లో "గోదారి గట్టు పైన రివ్యూ"ప్రదర్శించబడింది. సురేష్ మూవీ డిస్ట్రిబ్యూటర్ యం . భగవాన్ క్యాపిటల్ సినిమా జనరల్ మేనేజర్ లోకేష్ , సినీ ప్రేక్షకుల మధ్య సినిమా వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా గ్రామీణ నేపథ్యంలో వచ్చే సినిమాలకు ఆదరణ పెరుగుతోందని, ఆ





కోవలోకే వస్తుంది "గోదారి గట్టు పైన". సినిమా వస్తుంది అన్నారు. ప్రధానంగా గోదావరి తీరంలోని మనుషుల భావోద్వేగాలు, అక్కడి అందాలు మరియు ఒక సామాజిక ఇతివృత్తం చుట్టూ తిరుగుతుందన్నారు. ప్రధానంగా హీరో సుమంత్ ప్రభాస్, హీరోయిన్ నిధి ప్రదీప్ పల్లెటూరి వాతావరణానికి తగ్గట్టుగా నటించారన్నారు. సినిమా కథ మొత్తం గోదావరి గట్టు చుట్టూ ఉన్న ఒక చిన్న పల్లెటూరులో నిర్మించారన్నారు. పల్లెటూరి స్వచ్ఛత, అక్కడి మనుషుల మధ్య ఉండే ప్రేమానురాగాలు, అదే సమయంలో వారి మధ్య తలెత్తే విభేదాలను దర్శకుడు చాలా సహజంగా చూపించే ప్రయత్నం చేశారు. ఒక సామాన్యుడు తన ఊరి కోసం లేదా తన ఆశయం కోసం చేసే పోరాటమే ఈ చిత్ర ప్రధానాంశమని చెప్పారు. అనటీనటులు అందరూ కొత్తవారైనా, చాలా సహజంగా నటించారని, ముఖ్యంగా హీరో, హీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ పల్లెటూరి ప్రేమకథను గుర్తు చేస్తుందన్నారు. పాటలు వినసొంపుగా ఉన్నాయని, . సెకండాఫ్లో వచ్చే కొన్ని సెంటిమెంట్ సీన్స్ ప్రేక్షకులను కట్టిపడేస్తాయన్నారు. గోదావరి గట్టు మీద చల్లని గాలి పీల్చుకున్నంత ప్రశాంతంగా ఈ సినిమా సాగుతుందని, కుటుంబంతో కలిసి చూడదగ్గ చిత్రమన్నారు.

## ఈనెల 12 నుండి ఎప్సెట్‌బి 2026 పరీక్షలు

- నిమిషం ఆలస్యమైన పరీక్షకు గైర్హాజరే
- జూన్ 1న ఫలితాలు
- ఏపి ఎప్సెట్ చైర్మన్ ప్రసాద్ వెల్లడి



**కాకినాడ, మే 8 (వార్తాప్రభ) :** ఏపీ ఎప్సెట్ బి 2026 పరీక్షలు ఈనెల 12, 13, 14, 15, 18 తేదీలలో ఇంజనీరింగ్ పరీక్షలు, 19, 20 తేదీలలో అగ్రికల్చర్ ఫార్మసీ స్ట్రీమ్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ఏపీ ఎప్సెట్‌బి 2026 చైర్మన్, జేఎన్టీయూ విసి ప్రొఫెసర్ సిఎస్ఆర్కే ప్రసాద్ తెలిపారు. ఈ పరీక్షలకు ఇంజనీరింగ్ విభాగానికి రెండు లక్షల 75 వేల 784, అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షకు 78,435 మందితో పాటు మొత్తం మూడు లక్షల 55 వేల 11మంది పైగా నమోదైనట్లు ప్రసాద్ తెలిపారు. శుక్రవారం జేఎన్టీయూలోని విసి చాంబర్లో విలేకరులతో సమావేశం నిర్వహించి ఎప్సెట్ విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ప్రసాద్ మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు నుంచి ఐదు గంటల వరకు ఈ పరీక్షలను రాష్ట్రంలో 142 కేంద్రాల ద్వారా నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థులు పరీక్ష సమయానికి రెండు గంటల ముందే చేరుకోవాలని ఒక్క నిమిషం దాటిన లోనికి పరీక్ష రాసేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. 23వ తేదీన కీ విడుదల చేస్తామని అందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వాటిని స్వీకరించి నిపుణులతో చర్చించి దానికి సమాధానం అందిస్తామని చెప్పారు. వీలైనంతవరకు జూన్ ఒకటవ తేదీన పరీక్షా ఫలితాలను వెల్లడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు విసి ప్రసాద్ చెప్పారు. ఎంసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఎన్ మోహన్ రావు మాట్లాడుతూ ఏప్రిల్ 28వ తేదీ నుంచి విద్యార్థులకు అవసరమైన హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకునే అవకాశం ప్రభుత్వం వెబ్సైట్ల ద్వారా కల్పించిందన్నారు. పరీక్ష రాసే సెంటర్లో సీసీటీవీలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ సమావేశంలో ఓఎస్డి డి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ పరీక్ష పూర్తి ఆన్లైన్లోనే నిర్వహిస్తున్నామని అందుకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని సూచించారు.

## సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)సుజాతనగర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, సమగ్రంగా ఆరా తీశారు.మొదటగా సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సమగ్రంగా పరిశీలించారు. ఔట్ పేషెంట్ విభాగం, ఇన్ పేషెంట్ విభాగం, మందుల గది, సిబ్బంది హాజరు నమోదు పత్రాలు, ఔట్ పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించి రోజువారీగా నమోదవుతున్న కేసుల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు.రక్తపరీక్షలు, ఇతర నిర్ధారణ పరీక్షల నిర్వహణ, ల్యాబ్ సేవల పరిస్థితి, పరీక్షల ఫలితాలను రోగులకు సమయానికి అందిస్తున్న విధానంపై ఆరా తీశారు. మందుల నిల్వ గదిని పరిశీలించి అందుబాటులో ఉన్న మందుల స్టాక్, అవసరమైన మందుల లభ్యత, రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు.ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వార్డులు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోగులకు పరిశుభ్రమైన వాతావరణంలో మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్య అధికారి రమేష్ సిబ్బంది పాల్గొన్నారు

## బిసి సంక్షేమ శాఖ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సోమాచారి.



జవహర్ నగర్, మే 8:(వార్తా ప్రభ) తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలకు బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు మారోజు సోమాచారి హాజరై బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ అదే విధంగా జవహర్ నగర్ లో ఏర్పాటు చేయబోయే జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలేల విగ్రహ ఏర్పాటు గురించి, జవహర్ నగర్ లో బీసీ భవన్ కు స్థలాన్ని కేటాయించాలని కోరడం జరిగింది. వెంటనే స్పందించిన బీసీ సంక్షేమ శాఖమంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ జవహర్ నగర్ లో బీసీ భవన్ స్థలంకేటాయిస్తామని హామీ ఇచ్చారని బీసీ ఐక్యవేదిక జవహర్ నగర్ అధ్యక్షులు ఓ ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో బిసి నాయకులు నాగరాజుచారి, బీసీ ఐక్యవేదిక, కార్యదర్శులు,అశోక్ యాదవ్, గాలయ్య, రాజు యాదవ్ ,రాంబ్రహ్మం చారి తదితరులు పాల్గొన్నారు.

## ఏ అధికారంతోని భూమి పూజా చేద్దామనుకున్నారు..??

**ప్రోటోకాల్ గురించి మీకు తెలియదా.?**
**ఉప్పల్ ఎమ్మెల్యేను నిలదీసిన హైడ్రా కమిషనర్**
**కాప్రా కాంగ్రెస్ నేతల ఫిర్యాదుపై స్పందించిన కమిషనర్**



కాప్రా, మే 8:(వార్తా ప్రభ)ఏ అధికారంతోని కాప్రా చెరువులో భూమి పూజ చేద్దామనుకున్నారు. ప్రోటోకాల్ గురించి మీకు తెలియదా.అంటూ ఉప్పల్ ఎమ్మెల్యేపై హైడ్రా కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల విషయంలో మంత్రులు, జిల్లా మంత్రులు ఉంటారని మీకు తెలుసు కదా. వారిని ఎవరినీ కూడా కాదని మీరే ఎలా భూమి పూజా చేద్దామనుకున్నారంటూ ఎమ్మెల్యేను హైడ్రా కమిషనర్ నిలదీశారు.కాప్రా చెరువు అభివృద్ధికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి రూ.35 కోట్ల నిధులను మంజూరు చేయించారు. త్వరలోనే జిల్లా ఇంఛార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా భూమి పూజ చేసి పనులను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చెరువులో అభివృద్ధి పనులకు తానే భూమి పూజ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న కాప్రా కాంగ్రెస్ నాయకులు శుక్రవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి ఇదే విషయం చెప్పారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని వెంటనే ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఫోన్ చేసి పై విధంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ ప్రకారమే భూమిపూజ జరుగుతుందని కాప్రా కాంగ్రెస్ నేతలకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, మాజీ కౌన్సిలర్ రాజేందర్,జిల్లా మాజీ ఏ ఎం సి కొబ్బనూరి నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి,పొట్టు బాబురావు, జి సత్యనారాయణ, తన్నీరు శ్రీహరి, తోటకూర శ్రీకాంత్,గుణశేఖర్,రాజశీలన్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి) సుజాతనగర్, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ, నిల్వలు, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు, రవాణా ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యం, మొక్కజొన్న నిల్వల వివరాలను పరిశీలించి కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించి నాణ్యత ప్రమాణాలపై ఆరా తీశారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని, రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండే పరిస్థితి రాకుండా చూడాలని సూచించారు.కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. మొక్కజొన్న తరలింపునకు తగినన్ని లారీలు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. లోడింగ్, రవాణా సమస్యల కారణంగా మొక్కజొన్న కేంద్రంలోనే నిల్వ ఉండిపోతుందని వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వెంటనే తగినన్ని లారీలు ఏర్పాటు చేసి రవాణా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పి.ఆర్-126 రకం ధాన్యంలో “పిన్ పాయింట్ డ్యామేజ్” ఉన్నదనే కారణంతో రైస్ మిల్లర్లు ధాన్యాన్ని స్వీకరించడం లేదని రైతులు వివరించగా, దీనిపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. రైతుల ధాన్యం ఎక్కడా నిల్వ ఉండకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎంతో శ్రమించి పండించిన ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైనన్ని గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, తాగునీరు, తేమ కొలిచే పరికరాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం రవాణా, నిల్వ, లోడింగ్ తదితర అంశాలలో సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో భారతి, కొనుగోలు కేంద్రం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్‌నగర్ 'వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్' స్థలం మార్పుపై వివాదం.

● హైడ్రాకు సి.పి.ఐ. ఫిర్యాదు ● జిల్లా సిపిఐ ఇన్చార్జి తోటపల్లి శంకర్.






జవహర్ నగర్, మే 8:(వార్తా ప్రభ)మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ స్థలం మార్పుపై రాజకీయ దుమారం రేగుతోంది. మొదట కేటాయించిన స్థలాన్ని కాదని, వేరే చోటికి మార్చడం వెనుక అధికార పార్టీ నాయకుల ప్రమేయం ఉందని ఆరోపిస్తూ మేడ్చల్ జిల్లా సిపిఐ పార్టీ ఇన్చార్జి తోటపల్లి శంకర్ ఆధ్వర్యంలో సి.పి.ఐ. నాయకులు రంగంలోకి దిగారు.జవహర్‌నగర్ సర్వే నెం. 647/పి లోని 1 ఎకరం 20 గుంటల ప్రభుత్వ భూమిని వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణం కోసం అధికారులు గతంలో కేటాయించారు. స్థానిక తహశీల్దార్, ఇతర ప్రభుత్వ అధికారులు స్వయంగా వచ్చి స్థలాన్ని పరిశీలించి, నిర్మాణానికి ముగ్గు పోసి పనులు ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు.అయితే, తాజాగా ఈ నిర్మాణాన్ని సర్వే నెం. 647 నుండి సర్వే నెం. 646 కి మారుస్తూ అధికారులు నిర్ణయం తీసుకోవడంపై స్థానికులు, సి.పి.ఐ. నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

**సి.పి.ఐ. నాయకుల ప్రధాన డిమాండ్లు:** మేడ్చల్ నియోజకవర్గ సి.పి.ఐ. కార్యదర్శి తోటపల్లి శంకర్ నేతృత్వంలోని బృందం ఈ విషయంపై హైడ్రా కమిషనర్ కీసర ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. **వారి ప్రధాన ఆరోపణలు ఇవే:** సర్వే నెం. 647/పి లోని విలువైన భూమిని దక్కించుకోవడానికి అధికార పార్టీ నాయకులు కుట్ర పన్ని, హాస్టల్ నిర్మాణాన్ని పక్కకు మళ్లిస్తున్నారని వారు ఆరోపించారు. ప్రస్తుతం కేటాయించిన 647 సర్వే నంబర్ మహిళల రక్షణకు అనుకూలంగా ఉంటుందని, ఇక్కడే నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నట్లు వారు తెలిపారు.స్వలాభం కోసం ప్రభుత్వ భూములను కాజేయాలని చూసేవారికి అధికారులు సహకరించవద్దని, జవహర్‌నగర్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకోవాలని డిమాండ్ చేశారు.

**హెచ్చరిక:**మొదట నిర్ణయించిన స్థలంలోనే హాస్టల్ నిర్మాణం చేపట్టకుంటే పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూమిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు గుర్తు చేశారు.ఈ ఫిర్యాదు చేసిన వారిలో కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి. స్వరూప నాయక్, ఏ.ఐ.టి.యు.సి. నాయకులు అంబాల ఎల్లయ్య, తదితరులు ఉన్నారు. ఈ వార్తను హైడ్రా కమిషనర్ ఆర్డీవో కార్యాలయాలకు కూడా నివేదిక రూపంలో పంపడం జరిగింది. అధికారులు దీనిపై ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# నాగమల్లు మృతి సాంస్కృతిక విప్లవానికి తీరని లోటు

● రోడ్డు ప్రమాదంలో గాయపడి, మృతి చెందిన అక్షిత దినపత్రిక సూర్యపేట, నాగారం మండల రిపోర్టర్.
● సిపిఐ(ఎం.ఎల్)ప్రతిఘటన అనుబంధ సంస్థ పూర్వపు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షావలి.







జవహర్ నగర్, మే 8:(వార్తా ప్రభ)సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ సూర్యపేట డివిజన్, అరుణోదయ రాష్ట్ర కమిటీల సభ్యులు మరియు అక్షిత దినపత్రిక సూర్యపేట, నాగారం మండల రిపోర్టర్ టి.నాగమల్లు మృతికి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య పూర్వపు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షావలి తీవ్ర సంతాపాన్ని, వారి పార్టీ శ్రేణులకు, కుటుంబ సభ్యులు, బంధు,మిత్రులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. 2026, మే-08, శుక్రవారం రోజు పంపిన పత్రిక ప్రకటనలో మే-6, బుధవారం రోజు రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, 24 గంటలలోనే వరంగల్ లోని ఒక ప్రవేట్ హస్పిటల్ లో చికిత్స పొందుతూ గురువారం రోజు మరణించిన టి.నాగమల్లుకు విప్లవ జోహార్లు తెలియజేశారు. ఆయన మరణం సాంస్కృతిక విప్లవానికి, వారి పార్టీ శ్రేణులకు తీరనిలోటు అని అన్నారు. తుంగతుర్తి, లక్ష్మీపురం గ్రామానికి చెందిన నాగమల్లు, 33 సంవత్సరాల క్రితం సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ మదుసూదన్ రాజ్, నల్గొండ జిల్లా కార్యదర్శి దుబ్బాక సంజీవరెడ్డి నాయకత్వాన విప్లవ రాజకీయాలను ఒంట బట్టించుకున్నాడని గుర్తుచేశారు. అతిచిన్న వయస్సులోనే పస్తాల, పసునూరు, వెలుగుపల్లి, నాగారం, తుంగతుర్తి తదితర గ్రామాల్లో జరిగిన అనేక రైతుకూలీ సభలు, సమావేశాలలో విప్లవగేయాలను ఆలపించి, ప్రజలను, పార్టీ శ్రేణులను విశేషంగా ఆకట్టుకున్న వ్యక్తి అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగులూరి సోమాచారి ఆధ్వర్యంలో 1994 డిసెంబర్ నెలలో సామార్లకోటలోని కట్టమూరులో నెలరోజుల పాటు జరిగిన ఆరుణోదయ శిక్షణా తరగతులకు హాజరై, ఆ సంస్థకు రాష్ట్ర కమిటీ సభ్యుడిగా మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైయ్యాడని అన్నారు. బెంగాల్, కలకత్త, ఢిల్లీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లలో జరిగిన పార్టీ, ప్రజాసంఘాల సభలు, సమావేశాలలో ప్రజాకవిగా, గాయకుడిగా ప్రశంసలు అందుకున్నాడని అన్నారు. సింగరేణి కార్మిక, రైతు, రైతుకూలీలు, మహిళా, విద్యార్థి, యువజన సమస్యలపైనే గాక ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక పాటలు రచించాడని గుర్తుచేశారు. ఇల్లందు, ములుగు, తుంగతుర్తి నియోజకవర్గ ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో సాంస్కృతిక సైనానిగా భూర్జువా పార్లమెంట్ రాజకీయాలపై ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలతో నాగమల్లు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాడని అన్నారు. అందుకు కామ్రేడ్ సిపిరెడ్డి స్వయంగా ఆచరించి, నిర్మించిన గోదావరిలోయ ప్రతిఘటన పోరాటాల ద్వారానే సాధ్యం అని స్పష్టం చేసిన వ్యక్తి అని గుర్తుచేశారు. తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాలో వరదలు సంభవించి, నష్టపోయిన ప్రజానీకానికి అండగా అరుణోదయ ఆధ్వర్యంలో చేపట్టిన నెల రోజుల సాంస్కృతిక కార్యక్రమాల్లో ములుగు కన్నాయిగూడెం కమలక్క, గోవిందరావుపేట రజిత, గంధంపల్లి ముత్తక్క, మహబూబాబాద్ బలపాల వెంకటేష్, ఎమ్మిగనూరు లక్ష్మణ్, దానియల్ తదితర ప్రాంతాలకు చెందిన కళాకారులతో కలిసి కామ్రేడ్ నాగమల్లు కాళ్ళకు గజ్జెగట్టి, గొంగడి బుజాన వేసుకొని తన ఆట,మాట, పాటలతో రాష్ట్ర వ్యాప్తంగా నిధులు సమకూర్చాడని వెల్లడించారు. వరద బాదితులకు రెండు లారీలలో ఆహార దాన్యాలు, వంటసామాగ్రి, బట్టలను పంపిణీ చేయడంలో నాగమల్లు ప్రధాన పాత్ర వహించాడని పేర్కొన్నారు. సూర్యపేటలో జరిగిన భూటకపు ఎన్ కౌంటర్లో దుబ్బాక సంజీవరెడ్డి మరణం నాగమల్లును తీవ్రంగా కలిచివేసిందని అన్నారు. దీనికి తోడు 2002 లో ప్రతిఘటన పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీలలో తలెత్తిన రాజకీయ, నిర్మాణ సంక్షోభం, పార్టీ చీలికలకు దారితీసిన నేపథ్యంలో నాగమల్లు కొన్ని రోజుల పాటు స్థబ్దతకు గురైయ్యాడని అన్నారు. ఈ క్రమంలో సంజీవరెడ్డి మరణాంతరం ఏర్పడిన నిర్భందం వలన అప్పటి తుంగతుర్తి ఎమ్మెల్యే దామోదర్ రెడ్డి సమక్షంలో భూర్జువా కాంగ్రెస్ పార్టీలోచేరి 15 సంవత్సరాలు పనిచేశాడని అన్నారు. దానిలో ఇమడలేక 8 సంవత్సరాల కిందట న్యూడెమోక్రసీ పార్టీ లోచేరి పనిచేస్తున్న క్రమంలో నాగమల్లు మరణం తీవ్ర దిగ్భ్రాంతికి చేసిందని తెలియజేశారు. మరోవైపు నాగారం మండల రిపోర్ట్ గా మంచి పేరును గడించాడని షేక్ షావలి పేర్కొన్నారు.

## మహిళలు ఆర్థికంగా బలపేతం కావాలి కూటమి కాంక్ష - ఎమ్మెల్యే పంతం నానాజీ



కాకినాడ రూరల్, మే 8:(వార్తాప్రభ )మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే కూటమి ప్రభుత్వం కాంక్ష అని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు.కాకినాడ రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నందమూరి తారకరామారావు సమావేశం మందిరంలో డిఆర్ డిఎ (సెర్ప్ )వారి ఆధ్వర్యంలో ఏపీఎం సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొని కూటమి ప్రభుత్వం ద్వాక్రా యానిమాటర్స్ కి మంజూరు చేసిన సెల్ ఫోన్లు పంపిణీ చేసిన కాకినాడ రూరల్ పంతం నానాజీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ ద్వాక్రా గ్రూపులను బలోపేతం చేసిన ఘనత మన సీఎం నారా చంద్రబాబు నాయుడుదే అని, అదే విధంగా మన డిసీఎంపవన్ కళ్యాణ్ కూడా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించే వ్యక్తి అని తెలిపారు.

**వార్తా ప్రభ**

# హైదరాబాద్

## మంత్రి పొన్నం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిరియాల రాఘవరావు,ప్రీతమ్



శేరిలింగంపల్లి,మే 8 (వార్తాప్రభ):తెలంగాణ రాష్ట్ర రవాణా ఒ బీసీ సంక్షేమ శాఖ మంత్రి,హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ జన్మదిన సందర్భంగా మంత్రి క్వార్టర్స్‌లో మిరియాల రాఘవ రావు,మిరియాల ప్రీతమ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయురారోగ్యాలతో,మరెన్నో విజయాలతో ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.రాష్ట్ర అభివృద్ధి, బీసీ సంక్షేమం కోసం ఆయన మరింత సేవలందించాలని కోరుకున్నారు.

## పలు శుభకార్యాలకు హాజరయిన కాంగ్రెస్ నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి) సుజాతనగర్, మండలం, సింగభూపాలం గ్రామం నందు ఓణీల అలంకరణ, పంచెలు కట్టించు వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు. సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు అనంతరం వివాహ విందు వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమాల్లో సింగభూపాలం గ్రామ సర్పంచ్ కిన్నెర వెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాయకులు , బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంప్



హనుమాన్ జంక్షన్, మే8(వార్తాప్రభ )గన్నవరం నియోజకవర్గాన్ని రాష్ట్రానికే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని ధృఢ శంకల్పంతో పనిచేస్తున్న మన ప్రభుత్వ విప్ మరియు గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట రావు ఆదేశాల మేరకు, రాష్ట్ర రైతు కార్యనిర్వహన కార్యదర్శి గుండపనేని ఉమావరప్రాసాద్ (బుజ్జి), విరవల్లి గ్రామ ఎక్స్ వైస్ ప్రెసిడెంట్ లంకా అజయ్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు అమృతపల్లి సూర్యనారాయణ, జిల్లా తెలుగు యువత కార్యదర్శి మండాది రవీంద్ర ఆధ్వర్యంలో విరవల్లి గ్రామ పరిధిలో గల కుమ్మరి కాలనీ నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వీరవల్లి వైద్యాధికారులు మరియు స్టాఫ్ యొక్క ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్షలు మరియు స్కీనింగ్స్ నిర్వహించడం జరిగింది.కుమ్మరి కాలనీ ప్రజలకు ఈ మెడికల్ క్యాంపు నందు బిపి, షుగర్, హెచ్బి, బాడీ మాస్ ఇండెక్స్, పల్స్ రేటు, ఆక్సిజన్ సాట్యూరేషన్, బాడీ టెంపరేచర్, యూరిన్ రొటీన్ ఎక్సామినేషన్ టెస్టులు ఉచితంగా పరీక్షించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రతి గ్రామములో జరిగే ఈ ఉచిత మెడికల్ క్యాంపు నందు గల సేవలను వినియోగించుకోవాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైసర్ శరత్ చంద్ర, హెల్త్ విసిటర్ నాగలక్ష్మి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ప్రీతి, సుకన్య, ఏ ఎన్ ఎం లు సునీత, కమల, ఆశాలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ అండ్ చెక్కులు పంపిణీ



విస్సన్నపేట మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి) స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శ్రీను), తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కే రాజా, ఆకుల రాధాకృష్ణ, విస్సన్నపేట పట్టణ టిడిపి అధ్యక్షులు కొంగల శ్రీనివాసరావు, కలగర టిడిపి సీనియర్ నాయకులు గరిమెళ్ళ భాస్కరరావు, కలగర గ్రామ పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకటేశ్వరరావు,పగ్గుట్ల రమేష్, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు ఎన్ సూరిబాబు, మోదుగు వెంకటేశ్వరరావు, కారుమంచి బాబురావు, ఇజ్రాయిల్, కలగర గ్రామ కార్యదర్శి పి మారేష్, టైటాస్, గిరిజన సంఘ నాయకులు అశోక్ ఏ శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## మమత ఓడిన చోటుకు... బీజేపీ అతిథిగా బాబు

ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 9న కోల్‌కతాలో వెళ్తున్నారు. ఆయన ఆ రోజున జరిగే బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఎన్డీయేలో టీడీపీ కీలక మిత్ర పక్షం కావడంతో బాబుకు ఈ మేరకు ఆహ్వానం అందింది. దాంతో ఆయన ఈ నెల 9న ఉదయం 7:05కి ఉండవల్లిలోని తన నివాసం నుంచి బయల్దేరతారని, హెలికాప్టర్ ద్వారా విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుని అక్కడ నుండి 7:40కి ప్రత్యేక విమానంలో కోల్‌కతాకు పయనమవుతారని అధికార వర్గాలు తెలిపాయి. ఇక బాబు 9:20కి కోల్‌కతాలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన కొత్త సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమ వేదికకు వెళతారని చెబుతున్నారు. తొలిసారి పశ్చిమ బెంగాల్ లో కాషాయం పార్టీ నుంచి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయడంతో దేశంలోని ఎన్డీయేకు చెందిన 21 రాష్ట్రాల సీఎమలలో అత్యధిక శాతం ఈ చారిత్రాత్మక వేడుకకు హాజరవుతారని అంటున్నారు. దాంతో పాటుగా అనేక మంది జాతీయ స్థాయి నేతలు కూడా ఈ వేడుకకు అటెండ్ అవుతున్నారు. ఇక చంద్రబాబు ఈ కార్యక్రమానికి వెళ్లడం ఒక విధంగా రాజకీయంగా ప్రాధాన్యత కలిగిన అంశంగా చెబుతున్నారు. ఇక బీజేపీ దశాబ్దం కల నెరవేరుతున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ హోం మంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులు అంతా హాజరవుతున్న ఈ మహత్తర కార్యక్రమంలో బాబు పాల్గొని కొత్త ప్రభుత్వానికి బెస్ట్ విషెస్ చెబుతారని అంటున్నారు. బాబు వంటి సీనియర్ నేత జాతీయ స్థాయి నాయకుడు ఈ కార్యక్రమానికి వెళ్లడంతో దానికి జాతీయ స్థాయిలో ఎంతో ప్రాధాన్యత ఏర్పడుతోంది. ఇక కొన్నేళ్ల క్రితం వెనక్కి వెళ్తే 2019 ఎన్నికల సమయంలో చంద్రబాబు పశ్చిమ బెంగాల్ వెళ్లారు. ఆయన అప్పటి బెంగాల్ సీఎం మమతా బెనర్జీతో కలసి ప్రచారం నిర్వహించారు. ఇపుడు మళ్ళీ ఇన్నేళ్ళ తరువాత బాబు బెంగాల్ వెళ్తూండడం రాజకీయంగా చర్చకు దారి తీస్తోంది. ఇక చంద్రబాబుని పశ్చిమ బెంగాల్ లో ఎన్నికల ప్రచారనికి కూడా ఎ డీయే పెద్దలు ఆహ్వానించారు. అయితే ఆయనకు సమయాభావం కారణంగా తమిళనాడులో మాత్రమే ప్రచారం చేసి వచ్చారు. ఇపుడు బాబు బెంగాల్ వెళ్లడం ద్వారా ఎన్డీయేతో తన గట్టి బంధాన్ని మరోసారి లోకానికి స్పష్టం చేయనున్నారు. బాబు ఎన్డీయే మిత్రుడిగా ఉండడం ఆ కూటమికి ఎంతో బలం అయితే మమతా తదితరులు ఇండియా కూటమిలో ఉన్నా సరైన హైప్ ఆ కూటమికి రాకపోవడమూ రాజకీయ చర్చగానే ఉంది. మమత కోసం యూపీ నుంచి ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ కోల్ కటా వచ్చి సంఘీభావం ప్రకటించిన సందర్భమూ ఇక్కడ గమనార్హం. దేశ రాజకీయాల్లో నరేంద్ర మోడీ హవా పెద్ద ఎత్తున సాగుతున్న వేళ జాతీయ స్థాయిలో మంచి వ్యూహకర్తగా పేరున్న బాబు ఎన్డీయేలో కొనసాగడం విపక్షాలకు మరీ ముఖ్యంగా ఇండియా కూటమికి అతి పెద్ద లోటుగానే చూడాలని అంటున్నారు.

## జన గణనను వేగవంతం చేయండి



**విజయవాడ పశ్చిమ మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జన గణనను వేగవంతం చేయాలని సిటీ సెన్సెస్ ఆఫీసర్ మరియు విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఏ. రవీంద్రరావు అన్నారు. శుక్రవారం ఉదయం వన్ టౌన్ లో గల తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జన గణన చేసే ఎన్యూమేరేటర్లు మరియు సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ, జన గణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు, సంక్షేమ పథకాల అమలుకు ఎంతో కీలకమైన ప్రక్రియ అని తెలిపారు. ప్రతి ఇంటిని సందర్శించి సరైన వివరాలను సేకరించాలని, ప్రజలకు జనగణన ప్రాముఖ్యతను వివరించి సహకారం పొందాలని సూచించారు. ఎన్యూమేరేటర్లు కేటాయించిన ప్రాంతాలలో వేగవంతంగా సర్వే పూర్తి చేయడంతో పాటు, సేకరించిన వివరాల్లో ఖచ్చితత్వం పాటించాలని సూచించారు. జనగణనలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా సూపర్వైజర్లు నిరంతరం పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వానికి అవసరమైన గణాంకాల సేకరణలో జనగణన అత్యంత ప్రాముఖ్యత కలిగిన ప్రక్రియ కావడంతో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్లు కె. ప్రభుదాస్, కె. షమ్మీ, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు చంద్రబోస్ రాంబాబు, మోహన్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లల వదనాలు అందము



పసి పిల్లల వదనాలు
వికసించిన కమలాలు
సున్నితమైన హృదయాలు
చిగురించిన వృక్షాలు
చిన్నారుల అధరాలు
పారిజాత పుష్పాలు
చిట్టి చిట్టి పాదాలు
కొలనులోని పద్మాలు
బాలల తీయని పలుకులు
తలపించు తేనెధారలు
హంసను బోలిన నడకలు
రంజింపజేయు మనసులు
పసివారు వెన్నెల జల్లులు
పరిమళించే సిరిమల్లెలు
హృదయాలను ముద్దాడే
సుందర ప్రకృతి దృశ్యాలు

-గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# స్పష్టమైన లక్ష్యాలే విజయ సోపానాలు





**విజయవాడ పశ్చిమ మే 8:(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆశించిన లక్ష్యాన్ని చేరుకుని విజయం సాధించటానికి స్పష్టమైన లక్ష్యాలను నిర్ణయించుకోవాలని, అప్పుడే జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవటం సాధ్యమవుతుందని విజయవాడ డివిజన్ ఉప విద్యాశాఖాధికారి డి.సాంబశివరావు అన్నారు. ఇటీవలి పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 550కి పైగా మార్కులు తెచ్చుకున్న విద్యార్థుల 'ప్రతిభా సత్కార మహోత్సవం' ఎస్.కె.పి.వి.వి హిందూ హై స్కూల్స్ కమిటీ ఆధ్వర్యాన శుక్రవారం కె.బి.ఎన్ కాలేజీలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పదో తరగతి తర్వాత ఎంచుకునే కోర్సు అతని జీవితాన్ని ప్రభావితం చేస్తుందని, తమ శక్తిసామర్థ్యాలను పూర్తిగా వినియోగంలోకి తెచ్చుకునేలా కోర్సును ఎంపికచేసుకోవాలని సూచించారు. హిందూ హై స్కూల్స్ కమిటీ జనరల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోపిశెట్టి మల్లయ్య మాట్లాడుతూ తమ బిడ్డల భవిష్యత్తు కోసం అనేక కష్టనష్టాలు భరించి, జీవితాన్ని ధారపోసిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేని అన్నారు. కమిటీ అధ్యక్షులు టి.శేషయ్య మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పాఠశాల విద్య పునాది అన్నారు. హై స్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు, కె.బి.ఎన్ కాలేజీ కమిటీ అధ్యక్షులు ఉసిరిక ఉమామహేశ్వరరావు, కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాసు విద్యార్థులు సాధించిన విజయాలను అభినందిస్తూ ప్రసంగించారు. అనంతరం విద్యార్థులను అతిథులు ఘనంగా సత్కరించి, ప్రశంసా పత్రాలు అందించారు. డిగ్రీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.విజయ్ బాబు, ఫైన్ కళాశాల ప్రిన్సిపాల్ టి.నరేంద్ర పాల్గొన్నారు.

# కోర్టు కేసులపై నిరంతర సమీక్ష అవసరం

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్లో శాఖాధిపతులతో వివిధ కోర్టు కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసుల స్థితిగతులు, వాటిపై తీసుకోవాల్సిన చర్యలు, కోర్టు ఆదేశాల అమలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రతి కోర్టు కేసును సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, కేసుల పురోగతిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కోర్టు ఆదేశాలను సమయానికి అమలు చేయడం ప్రతి అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. కోర్టు కేసుల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా, శాఖల మధ్య సమన్వయంతో వేగవంతమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా, వివిధ శాఖలకు సంబంధించిన న్యాయపరమైన అంశాల్లో అవసరమైన పత్రాలు, నివేదికలు మరియు సమాచారాన్ని సిద్ధం చేసి న్యాయవాదులకు అందజేయాలని సూచించారు. కోర్టు కేసుల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కమిషనర్లు డాక్టర్ డి. చంద్రశేఖర్, ఎ. రవీంద్రరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యూసీడీ) ఎం. విజయలక్ష్మి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి.హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్యుకేషనల్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు

- 'విద్యార్థుల భద్రతే ప్రధాన లక్ష్యం - డీటీసీ యం. పురేంద్ర
- విద్యార్థులను విద్యాసంస్థలకు తీసుకొని వెళ్లే బస్సులపై తనిఖీలు నిర్వహించి భద్రత ప్రమాణాలను పరిశీలిస్తున్నా మన్న డిటిసి ఎం పురేంద్ర






**విజయవాడ, మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక బందరు రోడ్డు లోని డీటీసీ కార్యాలయం నుండి శుక్రవారంనాడు డీటీసీ యం. పురేంద్ర తెలిపారు. డీటీసీ యం. పురేంద్ర మాట్లాడుతూ విద్యార్థులను స్కూలుకు కాలేజీలకు తీసుకొని వెళ్లే బస్సులలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ జిల్లాలోని స్కూల్స్, కాలేజ్ బస్సులపై ప్రత్యేక తనిఖీలను రవాణాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు విస్తృతంగా కొనసాగిస్తున్నట్లు డీటీసీ యం. పురేంద్ర తెలిపారు. జిల్లాలో 1571 విద్యాసంస్థలకు చెందిన బస్సులు నడుస్తున్నాయని, వాటిపై ఈనెల 1వ తారీఖు నుండి ప్రత్యేక తనిఖీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లావ్యాప్తంగా 12 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ప్రతి బృందానికి సుమారు 130 బస్సుల చొప్పున తనిఖీ బాధ్యతలు అప్పగించినట్లు డీటీసీ వెల్లడించారు. ఈ తనిఖీలు ఆంధ్రప్రదేశ్ మోటారు వాహన నియమావళి లోని రూల్ 185(జి), కేంద్ర మోటారు వాహన నియమాలు (సీఎం విఆర్), ఏఐఎస్-63, ఏఐఎస్-52, ఏఐఎస్-135 మరియు ఇతర రోడ్డు భద్రతా ప్రమాణాల ప్రకారం తనిఖీలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 250 బస్సులను తనిఖీ చేయగా పలు భద్రతా లోపాలు గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు.

**తనిఖీలలో ప్రధానంగా గుర్తించిన లోపాలు:** 1. అత్యవసర ద్వారాల వద్ద సీట్లు ఏర్పాటు చేయడం వల్ల ఎమర్జెన్సీ ఎగ్జిట్‌కు ఆటంకం కలగడం2. వి ఎల్ టి డి పరికరాలు లేకపోవడం3. ఫైర్ ప్రొటెక్షన్ సిస్టమ్ మరియు ఫైర్ ఎక్స్టింగ్విషర్లు లేకపోవడం లేదా పనిచేయని స్థితిలో ఉండడం 4. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన సేఫ్టీ హ్యామర్లు అందుబాటులో లేకపోవడం 5. ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లు, రిఫ్లెక్టివ్ టేపులు మరియు ఇతర భద్రతా పరికరాలలో లోపాలు ఉండడం గుర్తించామని అన్నారు. గుర్తించిన లోపాలపై సంబంధిత విద్యాసంస్థల యాజమాన్యాలకు నోటీసులు జారీ చెయ్యడం జరిగిందన్నారు. ఈ నెల 20వ తారీఖు లోపు అన్ని లోపాలను సరిచేసుకోవాలని ఆదేశించినట్లు డీటీసీ తెలిపారు. స్కూల్ బస్సుల తనిఖీల సందర్భంగా బస్సులలో అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థులను సురక్షితంగా బయట కు తరలించే విధానంపై ఎవాక్యు వేషన్ డెమో నిర్వహించడంతో పాటు, ఫైర్ ఎక్స్టింగ్విషర్ల వినియోగంపై డ్రైవర్లు, అటెండర్లు మరియు విద్యాసంస్థల సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నట్లు పురేంద్ర తెలిపారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందుగానే అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు తమ బస్సులను పూర్తి భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేసి, ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని పురేంద్ర విజ్ఞప్తి చేశారు. భద్రతా ప్రమాణాలు పాటించకుండా లోపభూయిష్టమైన లేదా అనర్హమైన బస్సులతో విద్యార్థులను రవాణా చేసిన పక్షంలో మోటారు వాహన చట్టం (ఎం వి యాక్ట్) మరియు ఏపీ ఎంవీ రూల్స్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# జగ్గయ్యపేటలో మౌలిక వసతుల విప్లవం

**ధనం బోర్డు కాలనీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఛైర్మన్ రాఘవేంద్ర గారు**



**జగ్గయ్యపేట మే 8 (వార్తప్రభ )** పట్టణ ప్రజల చిరకాల వాంఛలను నెరవేరుస్తూ, మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మరియు మున్సిపల్ ఛైర్మన్ శ్రీరంగాపురం రాఘవేంద్ర స్పష్టం చేశారు. శుక్రవారం జగ్గయ్యపేట పట్టణంలోని స్థానిక ధనం బోర్డు కాలనీ నందు గల సుబాబుల తోట వద్ద రూ. 16 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే , రోడ్డు నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, రోడ్డు పటిష్టంగా ఉండాలని, వర్షపు నీరు నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థను కూడా సమన్వయం చేయాలని సూచించారు. ప్రజల పన్నుల రూపంలో వచ్చే ప్రతి పైసా సద్వినియోగం కావాలి, రోడ్డు నిర్మాణం ఖచ్చితత్వంతో ఉండాలి అని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మరియు ఛైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ధనం బోర్డు కాలనీలో సుబాబుల తోట ప్రాంత ప్రజలు గత కొంతకాలంగా సరైన రోడ్డు మార్గం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ ప్రాంతం బురదమయంగా మారి రాకపోకలు నరకప్రాయంగా మారేవి. ప్రజల కష్టాలను గుర్తించి, యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరు చేసి నేడు రోడ్డు నిర్మాణం చేపట్టాం. ఈ 16 లక్షల రూపాయల వ్యయంతో నిర్మితమవుతున్న రోడ్డుతో స్థానికుల దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది అని తెలిపారు. జగ్గయ్యపేట పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా, ప్రతి గల్లీలోనూ సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులను కల్పించేందుకు తాము కట్టుబడి ఉన్నామని వారు పేర్కొన్నారు. పట్టణంలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులు సమాంతరంగా జరుగుతున్నాయని, రాబోయే రోజుల్లో పట్టణ ముఖచిత్రం పూర్తిగా మారిపోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ,12 వ వార్డు కౌన్సిలర్ వేదిలాపురి అలేఖ్య సైదా, కౌన్సిలర్స్ నకిరకంటి వెంకట్ , పేరం సైదేశ్వరరావు మున్సిపల్ అధికారులు, పట్టణ ముఖ్య నాయకులు మరియు కాలనీ వాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తమ ప్రాంత సమస్యను గుర్తించి రోడ్డు మంజూరు చేసినందుకు స్థానికులు ఎమ్మెల్యే కి, ఛైర్మన్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## 10న ఎస్ .హెచ్.ఓ.లో ఉచిత దంత వైద్య శిబిరం

**గుంటూరు టౌన్ మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ ,మానవత స్వచ్ఛంద సేవా సంస్థసంయుక్తంగా ప్రతినెల రెండో ఆదివారం "స్పెషలిస్టుల ఉచితవైద్య శిబిరాల "లో భాగంగా 10 వ తేదీ ఆదివారం " ఉచితదంత వైద్య శిబిరం, శాస్త్రీయ అవగాహన సభ "నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి .సేవకుమార్ ,పావులూరి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు 2/1 బ్రాడీపేట లోని ఎస్ .హెచ్. ఓ భవనంలో నిర్వహించే ఈ వైద్య శిబిరంలో దంత వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ చల్లా చైతన్య పాల్గొంటారన్నారు. ఈ శిబిరానికి ముందు దంత సంబంధ వ్యాధులు , చికిత్స విధానాలు, పిల్లలలో ,పెద్దలలో దంత పరిరక్షణ, తదితర అంశాలపై శాస్త్రీయ అవగాహన సభ ఉంటుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా వారు ఆ ప్రకటనలో కోరారు.

## దోమల వల్ల కలిగే వ్యాధుల నివారణ కొరకు ఫ్రైడే డ్రై డే



**విజయవాడ పశ్చిమ మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దోమల వల్ల కలిగే వ్యాధుల నుండి నివారణ కొరకు ఫ్రైడే ఫ్రైడే నిర్వాహనతో ప్రజలకు అవగాహన కల్పించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం రాఘవేంద్ర థియేటర్, అయోధ్య నగర్ పరిసర ప్రాంతాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు విఎంసి సిబ్బంది అవగాహన కల్పించారు. అందులో భాగంగా అక్కడ నివసిస్తున్న ప్రజల వారి ఇళ్లలో ఉన్న నీటి నిల్వలను శుభ్రం చేస్తూ ప్రతి ఫ్రైడే డ్రై డే నిర్వహించాలని, వారికి అవగాహన కల్పిస్తూ దోమలు పెరగకుండా ఆంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సిబ్బంది, ఏ ఎన్ యం లు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రం 6 లో కిషోరీ వికాస కార్యక్రమం





**పెనుగంచిప్రోలు, మే 8( వార్త ప్రభ )** ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు ప్రాజెక్ట్ సీడీపీఓ సత్యవాణి ఆదేశాల మేరకు సూపర్వైజర్ రజిని ఆధ్వర్యంలో శుక్రవారం పెనుగంచిప్రోలు 6వ అంగన్వాడీ కేంద్రం నందు కిషోరి వికాసం కార్యక్రమం నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా లీగల్ కం. ప్రోహిభిషన్ ఆఫీసర్ కట్టా. కిరణ్ కుమార్ మాట్లాడుతూ బాలికల పెళ్ళివయసు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలి. అలాకాకుండా 18 సంవత్సరాల లోపు బాలికలకు బాల్య వివాహం జరిపిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని వివరించారు. సూపెర్వైజర్ రజిని మాట్లాడుతూ బాలికల్లో రక్తహీనత గురించి వివరిస్తూ బాలికలకు హెచ్ బి 12 శాతం కంటే తగ్గకుండా ఉండాలనీ, రక్తహీనత పెరగటానికి పౌష్టికహారం తీసుకోవాలని వివరించారు .మహిళ పోలీస్ విజయలక్ష్మి మాట్లాడుతూ బాలికలకు 18 సంవత్సరాలలోపు వివాహం చేస్తే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ కి కాల్ చేయమని వివరించటం జరిగినది. ఈ కార్యక్రమం లో లాయర్ కిరణ్ కుమార్ సూపెర్వైసర్ రజిని , మహిళ పోలీస్ విజయలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు,హెల్పర్స్,కిషోర బాలికలు, పాల్గొన్నారు...

## మైనార్టీ సంక్షేమంపై ఛైర్మన్ తో సమావేశమైన ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు, పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి.



**రెడ్డిగూడెం మే 8(వార్తాప్రభ ప్రతినిధి ):**రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ ని వారి కార్యాలయం లో ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పైడమర్ల కిరణ్ కుమార్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి -- సామాజిక సమగ్రత -- మైనార్టీ సంక్షేమంపై విస్తృతంగా చర్చించారు. సమాజంలోని ప్రతి వర్గానికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు, విద్యా ప్రోత్సాహకాలు, స్వయం ఉపాధి పథకాలు మరింత విస్తరించాలని కోరారు. నాయకుల మధ్య జరిగిన ఈ సమావేశం పరస్పర గౌరవానికి, ప్రజాసేవ పట్ల నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది.

# ధాన్యం అగ్నిప్రమాద బాధిత రైతుకు అండగా “సత్యం వాసంశెట్టి ఫౌండేషన్”

**కాలిపోయిన ధాన్యానికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేసిన వాసంశెట్టి సత్య**

**బాధిత రైతుకు ప్రభుత్వపరంగా నష్ట పరిహారం అందేలా కృషి**



**కె.గంగవరం, మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రామచంద్రపురం నియోజకవర్గం కె.గంగవరం మండలం కుందూరు గ్రామంలో గురువారం జరిగిన అగ్నిప్రమాదంలో ధాన్యం కోల్పోయిన కౌలు రైతు పంపన కాశీ విశ్వేశ్వరరావుకు కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం అండగా నిలిచారు. బాధిత రైతు కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.20 వేల ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. పొలంలో ఆరబెట్టిన ధాన్యం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలకు ఆహుతై సుమారు 20 బస్తాల వరకు ధాన్యం కాలిపోయినట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు. ఈ ఘటనతో రైతు కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది.ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెంటనే స్పందించి ప్రమాదంపై ఆరా తీశారు. అమరావతిలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరుగుతున్న జిల్లా కలెక్టర్ల సమావేశంలో బిజీగా ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసి బాధిత రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం తన తండ్రి వాసంశెట్టి సత్యంను రైతు వద్దకు పంపించి పరామర్శించడంతో పాటు ఆర్థిక సహాయం అందేలా చర్యలు చేపట్టారు.రెవెన్యూ అధికారులు ఘటనపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపిన నేపథ్యంలో ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని సత్యం తెలిపారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ.. రైతు కష్టానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రమాదంలో నష్టపోయిన రైతుకు మంత్రి వాసంశెట్టి సుభాష్ పూర్తి సహకారం అందిస్తారని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముందుకు వచ్చి నేనున్నా అంటూ సహాయం అందించే మంత్రి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం సామాజిక సేవను పలువురు కీర్తించారు. షార్ట్ సర్క్యూట్ ప్రమాదాన్ని కారణమైన మూడు విద్యుత్ స్తంభాలను మంత్రి ఆదేశాలతో విద్యుత్ శాఖ అధికారులు వెంటనే మార్చడం గమనార్హం. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి బాబి, కొత్తపల్లి మురర్జీ, వనచర్ల శ్రీనివాసు, సుంకర శ్రీనివాసరావు, అనసూరి ఆంజనేయులు, కడలి రాంబాబు, కట్టా నాగేశ్వరరావు, కవల నానాజీ, స్థానిక కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మరొక నలుగురు ఎంపిక మొత్తం 15 మందికి అడ్మిషన్లు



**రెడ్డిగూడెంమే 8(వార్తాప్రభ ప్రతినిధి ):** రెడ్డిగూడెం ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ఆఫ్ ఫ్రీ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్ నందు ఉచితంగా శిక్షణ పొందిన మరొక నలుగురు ఎంపికైనట్లు ఆ సంస్థలు నిర్వాహకులు చాట్ల విజయకుమార్ తెలిపారు. మొదటి విడతలో 11 మందికి రెండో విడతలో నలుగురు మొత్తం ఇప్పటి వరకు 15 మంది బాలబాలికలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 5 వ తరగతి ప్రవేశానికి సీట్లు లభించాయని ఆయన తెలిపారు. వీరిలో పది మంది బాలికలు, ఐదుగురు బాలురు ఉన్నారని వారందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అలాగే ఇలాంటి ఉన్నతమైన కార్యక్రమానికి సహకరిస్తున్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## కనకదుర్గమ్మ అన్నదాన ట్రస్టుకు లక్షా వెయ్యి నూట పదహార్లు విరాళం



**విజయవాడ పశ్చిమ మే 07: (వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానానికి పటమట విజయవాడ నివాసి పాలకొండ తులసి రాంబాబు రమాదేవి దంపతులు శుక్రవారం అమ్మవారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ. 1,01,116/- (అక్షరాలా లక్షా ఒక వెయ్యి నూట పదహారు రూపాయలు) నగదును విరాళంగా అందజేశారు.దాతలు ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును ఆలయ అధికారులకు స్వయంగా హ్యాండోవర్ చేశారు. దాత దంపతులకు ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించి, అనంతరం వేదపండితులతో ఆశీర్వచనం చేయించారు. వారికి అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం మరియు చిత్రపటాన్ని బహూకరించారు.

## విజయదుర్గంబిక విగ్రహ ప్రతిష్ట



**రాజాం, మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొండం పేట గ్రామంలో శ్రీ విజయదుర్గంబిక విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం నిర్వహి ంచారు. ఆలయ ధర్మకర్త ముద్దాన సత్యారావు , శాంతి కుమారి దంపతులు మరియు గ్రామస్తులు ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట , విశిష్ట అభిషేకాలు పూజలు , అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అయ్యప్ప స్వామి ఆలయ అర్చకులు. ఆరవెల్లి శంకర్ చంద్రశర్మ ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్య శర్మ పరివేక్షణలో అమ్మవారి ఊరేగింపు. ప్రతిష్ట కార్యక్రమం వైభోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి రామచంద్రరావు జ్యోతి దంపతులు, రఘు, శివ తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## నిత్యాన్నదాన పథకమునకు విరాళం



**జగ్గయ్యపేట మే 8 (వార్తప్రభ)** మండలము తిరుమలగిరి గ్రామములో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము నందు జరుగుచున్న నిత్యాన్నదాన పథకమునకు ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం మక్కపేట వాస్తవ్యులు కామినేని సైదులు రాములమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు సుబ్బారావు రూ.25,116/- రూపాయల విరాళముగా అందజేసియున్నారు. వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా సిబ్బంది శ్రీ స్వామి వారి ప్రసాదములు అందజేయుట జరిగినది అని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గుమ్మా వెంకటేష్, సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి వారు తెలియజేసియున్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నందుకే ఇది మంచి ప్రభుత్వం అంటున్నారు ప్రజలు

**● ముఖ్యమంత్రి దృష్టికి చేరిన విజయవాడ సమస్యలు ● సమస్యల పరిష్కారం పై సానుకూలంగా స్పందించిన సీఎం ● త్వరలో పెన్షన్ లపై ప్రభుత్వం కొత్త పాలసీ ● గత ప్రభుత్వ పెద్దలు ఎవరు ప్రజల దగ్గరికి వెళ్లింది లేదు ● విజయవాడ పశ్చిమ నియోజకవర్గ 45 వ డివిజన్ ప్రజాదర్బార్లో ఎంపీ కేశినేని చిన్ని వెల్లడి**





**విజయవాడ పశ్చిమ మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 45 వ డివిజన్ లో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కు ఎంపీ కేశినేని చిన్ని హాజరై ప్రజల నుండి నేరుగా సమస్యలు అడిగి తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారం కోసం అధికారుల తో మాట్లాడి సమస్యలపై వెంటనే స్పందించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు యువనేత మంత్రి లోకేష్ సూచనల మేరకే ప్రజా దర్బార్ కార్యక్రమం దిగ్విజయంగా సాగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమం ఎక్కడ ఏర్పాటు చేసిన ప్రజలు అనేక సమస్యలతో ప్రజా దర్బార్ కు వస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన అనేక ఇబ్బందుల వల్ల ప్రజలు ప్రజా దర్బార్ కు వస్తున్నట్లు తెలియజేశారు. ఇప్పటికే విజయవాడలో ఉన్న అనేక సమస్యలపై జిల్లా కలెక్టర్ తో పాటు విజయవాడ పార్లమెంట్ లో ఉన్న ప్రజాప్రతినిధులు అంతా కలిసి ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలు తీసుకువెళ్లామని ముఖ్యమంత్రి చంద్రబాబు సమస్యలు అన్నిటిపై సానుకూలంగా స్పందించి తగిన రీతిలో పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు.అనేకమంది ప్రజలు పెన్షన్స్ పై సమస్యలు వచ్చాయని త్వరలోనే ప్రభుత్వం కొత్త పాలసీని పెన్షన్స్ పై తీసుకురానిందని అన్నారు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఎప్పుడూ ముందుగానే ఉంటుందని ఇది మీ అందరి ప్రభుత్వమని ప్రజలకు తెలిపారు ఎన్నికల్లో ఇచ్చిన సంక్షేమ పథకాలు అని ఒక్కొక్కటిగా అమలు చేశామని గత ప్రభుత్వంలో ఎవరు ప్రజల దగ్గరకు వెళ్ళిందే లేదని అన్నారు జీవో నెంబర్ 30ని త్వరలోనే తీసుకువచ్చి ప్రతి ఒక్క లబ్ధిదారుడికి రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వటం జరుగుతుందని చిన్ని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోఉమ్మడి కృష్ణ గ్రంథాలయ చైర్మన్ ఎమ్ ఎస్ బేగ్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ రాకేష్,నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సాయి సుధాకర్, పార్టీ జిల్లా నాయకులు లక్ష్మణరావు, పిల్ల శీను,మహిళ అధ్యక్షులు నసీమా నాయకులు పద్మ, మార్కెటింగ్ ఉపాధ్యక్షులు పి మాధవ, ఐ టి డి పి నియోజకవర్గ అధ్యక్షుడు చైతన్య నాయకులు కామా దేవరాజు,పార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఆశ వాణిజ్య విభాగంజిల్లా అధ్యక్షుడు సోలంక రాజు డివిజన్ అధ్యక్షులు పేరం సత్యనారాయణ. ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని..డివిజన్ నాయకులు చంద్రశేఖర్,మనోహర్, వంశీ,గౌరి ఎంరెడ్డి దయసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాస్ రావుకు సేవా పురస్కారం

## పలువురి అభినందన



**జగ్గయ్యపేట మే 8 (వార్తప్రభ)** ప్రపంచ వ్యాప్తంగా మే 8వ తేదీన అంతర్జాతీయ రెడ్ క్రాస్ మరియు రెడ్ క్రెసెంట్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్న నేపథ్యంలో, మానవతా దృక్పథంతో విశేష సేవలందిస్తున్న ఎన్టిఆర్ జిల్లా రెడ్ క్రాస్ నిర్వహణ కమిటీ సభ్యులు, ప్రముఖ సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివా్రసావు కు ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ రెడ్ క్రాస్ కమిటీ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనాంట్ సేవా పురస్కారం' దక్కింది. తూర్పు గోదావరికి చెందిన శ్రీ మాణిక్య రెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ వారు ఈ పురస్కారాన్ని అందజేశారు.రెడ్ క్రాస్ సంస్థ వ్యవస్థాపకులు, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత హెన్రీ డ్యూనాంట్ జయంతిని పురస్కరించుకుని ఈ అవార్డును ప్రధానం చేయడం జరిగిందని కర్లపాటి తెలిపారు. ఈ మేరకు మాణిక్య రెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ చైర్మెన్ సత్యనారాయణ మెయిల్ ద్వారా సమాచారం అంధించినట్లు తేలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కర్లపాటి వెంకట శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రతి సంక్షోభం మధ్యలో మానవత్వమే గెలవాలి అన్న హెన్రీ డ్యూనాంట్ మాటలే తనకు స్ఫూర్తి అని రెడ్ క్రాస్ ఆశయాలైన నిష్పాక్షికత, తటస్థత మరియు స్వచ్ఛంద సేవలను తూచా తప్పకుండా పాటిస్తూ, సమాజంలోని అణగారిన వర్గాలకు అండగా ఉండటమే తన లక్ష్యమని పేరుకొన్నారు. ఈ పురస్కారం బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. అంతర్జాతీయ రెడ్ క్రాస్ కమిటీ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనాంట్ కు నివాళ్లు అర్పించరు. ఈ సందర్భముగా కర్లపాటిని రెడ్ క్రాస్ వైస్ ఛైర్మన్ డాక్టర్ వెలగా జోషి, సెక్రెటరీ చిట్టిబాబు, జోషి , రమేశ్, డా అనిల్ కుమార్ తదితురులు అభినందించారు.

# పేద ముస్లిం విద్యార్థులను మేం చదివిస్తాం

**● కీలక నిర్ణయం తీసుకున్న వక్ఫ్ బోర్డ్ ● చదువులో మెరిట్ ఉన్న పేద విద్యార్థులకు ఉచిత ఇంటర్ విద్య ● దేశ చరిత్రలో ఈ నిర్ణయం ఒక నూతన అధ్యాయం ● టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ ఫతావుల్లాహ్**



**విజయవాడ పశ్చిమ మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పేద ముస్లిం విద్యార్థులు చదువుకునే స్తోమత లేక ఆగిపోయే పరిస్థితి ఉన్న ఈ రోజుల్లో వక్ఫ్ బోర్డ్ కీలక నిర్ణయం తీసుకుంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా గురునానాక్ కాలనీ లోని విజయవాడ ఎంపీ కార్యాలయం నందు టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముహమ్మాద్ ఫతావుల్లాహ్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఫతావుల్లాహ్ మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏపీ వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం 500 మంది పేద ముస్లిం విద్యార్థులను ఉచితంగా ఇంటర్మీడియట్ ఏ కార్పొరేట్ కళాశాలలోనైనా చదివించే విధంగా నిర్ణయం తీసుకోవడం గొప్ప పరిణామం అని ఫతావుల్లా అన్నారు.విద్యకు పేదరికం అడ్డుకాకూడదనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనని దాన్ని అక్షరాల పాటించే దిశగా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆచరణలోకి తీసుకువచ్చారని తెలిపారు.ముస్లిం పేద విద్యార్థులంతా ఈ సదఅవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు.ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు తీసుకోవడం ఇప్పటికే ప్రారంభమయ్యాయని ఈనెల 12 న ఆన్లైన్ అప్లికేషన్ చివరి తేదీ అని విద్యార్థులకు తెలియజేశారు.ఈనెల 17న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా ప్రధాన కేంద్రాల్లో టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నారని ఈ టెస్ట్ లో పాస్ అయిన వారికి ఉచిత ఇంటర్మీడియట్ విద్య అందించనున్నట్లు తెలియజేశారు. వైసీపీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్ పై తప్పుడు వ్యాఖ్యలు చేయడం మానేసి అభివృద్ధి వైపుకి రాష్ట్రాన్ని నడిపించే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన విధానాన్ని చూసి నేర్చుకోవాలని సూచించారు....ఈ కార్యక్రమం లో పశ్చిమ నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు తమీమ్ అన్సర్ సెంట్రల్ నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు గౌస్ బాషా తూర్పు నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు షరీఫ్ సీనియర్ మైనారిటీ నాయకులు అబ్దుల్ ఖాలీక్ ఇర్ఫాన్ 54 వ డివిజన్ క్లస్టర్ కరీముల్లా, నాయకులు అబ్దుల్ కరీం,సయ్యద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ధర్నా..




**మచిలీపట్నం మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ పిలుపు మేరకు, బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆందోళన కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం వినూత్నంగా మౌన ధర్నా ( సైలెంట్ సిట్ యాక్షన్) ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి, శాంతియుతంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. బ్యాంకుల్లో తగిన సిబ్బంది నియామకాలు చేయడం, శాశ్వత ఉద్యోగాలను నియమించి అవుట్‌సోర్సింగ్ ను నిలిపివేయడం, పెన్షన్ ,మెడికల్ సమస్యలను పరిష్కరించడం, ఉద్యోగులపై పెరుగుతున్న పనిభారం తగ్గించడం వంటి ప్రధాన డిమాండ్లపై కేంద్ర బ్యాంకు యాజమాన్యం తక్షణ చర్యలు తీసుకోవాలని ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలను ఎన్నిసార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా సరైన పరిష్కారం లభించకపోవడంతో ఈ నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు.ఈ మౌన ధర్నా ద్వారా ఉద్యోగుల ఐక్యత, హక్కుల పరిరక్షణ, నిబద్ధతను స్పష్టంగా పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఫెడరేషన్ పిలుపు మేరకు ఉద్యమ కార్యక్రమాలు కొనసాగనున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం రీజినల్ సెక్రటరీ ఎల్ సుబ్రహ్మణ్యం, లోకల్ సెక్రటరీ లు ఎస్ ఝాన్సీ, ఎం కావ్యా, జి విజయ కృష్ణ, జి వాసు దేవ్, ఎం లక్ష్మి నారాయణ, కె డి శ్రీ చరణ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవం






**మార్కాపురం, మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక నెహ్రూ బజార్ వద్ద గల శ్రీ షిర్డీ సాయి బాబా మందిరం నందు వెలిసిన చంద్ర మౌళీశ్వర దేవాలయం నందు నూతన ధ్వజ స్తంభ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించుచున్నారు, నూతన ధ్వజ స్తంభం ను పట్టణ పుర వీధులలో ఊరేగింపు నిర్వహించారు. బ్రహ్మర్షి మైలటూరి రవిశంకర్ శర్మ నెత్రుత్వం లో ఈ రోజు 8 వ తేదీ గణపతి పూజ, రుద్రాభిషేకం, గోపూజ, తదితర పూజలు జరిగాయి. 9 వ తేదీ ధాన్యధి వాసం, జలా దివాసం, పుషవాది వాసం, 1,వ తేదీ ఉదయం 9-30 నిముషాలు కు ధ్వజ స్తంభ ప్రతిష్ట, 11-30 ని. పూర్ణహుతి, మధ్యాహ్నం 1 గంటకు అన్న ప్రసాదం జరుపుచున్నట్లు మందిరం కార్యదర్శి గోపాలుని హరి హర రావు తెలిపినారు. మందిరం అధ్యక్షులు పేరం సత్యనారాయణ కుమారులు పేరం రమేష్ వీరి ధర్మపత్ని ఉమాదేవి ధ్వజ స్తంభం నకు భూరి విరాళం సమర్పించారు. భక్తులు అందరూ పాల్గొనాలని మందిరం కోశాధికారి పి.ఎల్.ఎన్.వి. నాగరాజు కోరారు.మందిరం కమిటీ సభ్యులు చీతిరాల పవన్, కృష్ణ మోహన్, గోపిశెట్టి కొండయ్య, విజయ్, కరీం, వెంకటేశ్వర రెడ్డి, మధు, సాయిబాబా, మహిళా కమిటీ సభ్యులు, యువజన సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మందిరం మేనేజర్ అంగం సతీష్ నాయుడు కార్యక్రమం పర్యవేక్షణ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు, బీజేపీ నాయకులు పీవీ కృష్ణ రావు, బిసి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి ప్రసాద్ యాదవ్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆదురుపల్లి ఎస్టీ అంగన్వాడి కేంద్రంలో కిషోరి వికాసం కార్యక్రమం





**చేజర్ల మే 08 (వార్తాప్రభ)** వేసవి సెలవుల కిషోరీ వికాసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆదూ రుపల్లి సచివాలయం పరిధిలో ఆదూరు పల్లి ఎస్టీ అంగన్వాడీ కేంద్రంలో కిషోరీ వికాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలు వరకు బాలికలు సఖి గ్రూప్ బాలురు యువగ్రూపు రెండు గ్రూపులు తయారుచేసి వీరందరినీ సమావేశానికి హాజరు పరిచి కిషోర్ బాలికలు రక్తహీనత లేకుండా ఉండాలంటే మంచి పోషక విలువలు ఉన్నటువంటి ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలి ప్రతి ఒక్కరికి హిమోగ్లోబిన్ 12 నుంచి 14 గ్రా ములు లోపు ఉండవలెను అలాగే బాలుర కూడా 12 నుండి 16 గ్రాములు లోపు హిమోగ్లోబిన్ ఉండేటట్లు వారు మంచి ఆహారం తీసుకొని రక్త పరీక్షలు చేయించుకొని ప్రతి ఒక్కరు కూడా జాగ్రత్త వహించి రక్తహీనత లేకుండా ఉండేలా తల్లిదండ్రులు అందరూ కూడా తగిన జాగ్రత్త వహించవలనని తెలియజేస్తూ ఇంకా వారికి చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నంబరు గురించి తెలియజేసి అవసరమైనప్పుడు ఎవరైనా ఇబ్బంది వచ్చినప్పుడు ఆడపిల్లలు బయటకు వెళ్ళినప్పుడు ఏదైనా అనుకోని పరిస్థితుల్లో ఇబ్బంది కలిగినప్పుడు ఈ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని తెలియజేసి ఇంకా 18 సంవత్సరాల లోపు ఎవ్వరు కూడా బా ల్యవివాహాలు చేయకూడదు ఒకవేళ చేసినట్లయితే వారికి చట్టరీత్యా చర్య తీసుకొనబడునని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం నందు నందు సూపర్వైజర్ ఎం. పద్మ అంగన్వాడీ కార్యకర్తలు కృష్ణవేణి లావణ్య పాపమ్మ పాల్గొన్నారు.

# సుజనా చౌదరి కార్యాలయంలో ఎల్వోసీ అంద చేత..



**విజయవాడ పశ్చిమ మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 46 వ డివిజన్.కు చెందిన ముదిలి శంకరరావు గుండె సంబంధిత వ్యాధితో బాధ పడుతున్నాడు. బైపాస్ సర్జరీ కోసం 5,00,000/- ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. బాధితుడు ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయాన్ని సంప్రదించారు. అతని వైద్య సహాయం కోరుతూ సీఎం సహాయ నిధికి ఎమ్మెల్యే సుజనా చౌదరి లేఖ రాసారు.. దీనికి సంబంధించినా ఎల్వోసీ నీ రోగి కుటుంబ సభ్యులకు అంద చేశారు.. కార్యక్రమంలో 49 డివిజన్ జనసేన అధ్యక్షుడు బాదర్ల శివ ,, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ . సుజన మిత్ర లు పాల్గొన్నారు..

# కొండపల్లి గజపతి చెరువు ఆక్రమణలపై హైకోర్టు ఆగ్రహం

**ఆయుర్వేద హాస్పటల్ నిర్మాణానికి బ్రేక్**



**ఇబ్రహీంపట్నం, మే 08(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి గజపతి చెరువు ఆక్రమాలపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆర్ఎస్ నెంబర్ 433 లో 42 ఎకరాల 33 సెంట్లు లో 14 ఎకరాలు మాత్రమే ప్రస్తుతానికి గజపతి చెరువు ఉన్నదని... రెవెన్యూ అధికారులు కోర్టుకు వివరించారు. దీంతో ఆగ్రహించిన హైకోర్టు సుప్రీంకోర్టు ఉత్తర్వులు ప్రకారం చెరువులో ఎటువంటి కట్టడాలు చేయడానికి వెల్లేదని అది కోర్టు భవనమైన కూల్చేయాల్సిందేనని వెంటనే ఆక్రమణలో ఉన్న దానిమీద కౌంటర్ దాఖలు చేయాలని రెవిన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.చెరువుల్లో కట్టడానికి వీల్లేదని సుప్రీంకోర్టు ఉత్తర్వులు స్పష్టంగా ఉన్నప్పటికీ మున్సిపాలిటీ తీర్మానం చేయటం, రెవెన్యూ వారు ఆయుర్వేదిక్ హాస్పిటల్ కు 5 సెంట్లు భూమి కేటాయించడం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. వెంటనే నిర్మాణంలో ఉన్న ఆయుర్వేదిక్ హాస్పిటల్ నిర్మాణం ఆపేయాలని కోర్టు ఆదేశించింది. ఆక్రమణలో ఉన్న 28 ఎకరాలు ఇప్పుడు సస్పెన్స్ నెలకొంది, వి టి పి ఎస్ సెక్టార్ 2 కోటర్స్ సుమారు 10 ఎకరాలు కౌంటర్ దాఖలు చేసిన తర్వాత హైకోర్టు ఉత్తర్వులు ఏ విధంగా ఉంటాయో వేచి చూడాలి.

# క్యాన్సర్ పై అవగాహన సదస్సు..

**గ్రామీణ వైద్యులకు ప్రత్యేక శిక్షణ - 200 మందికి అవగాహన..**




**మచిలీపట్నం మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం ఎస్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో గుంటూరు తక్కెళ్లపాడు కేంద్రంగా సేవలందిస్తున్న కిమ్స్ చక్ర క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధులపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఇటీవల కాలంలో విపరీతంగా పెరుగుతున్న క్యాన్సర్ కేసుల నేపథ్యంలో ప్రజల్లో మరియు గ్రామీణ వైద్యుల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ చక్ర క్యాన్సర్ హాస్పిటల్ ఎండీ, మెడికల్ ఆంకాలజిస్ట్ డీఎం డాక్టర్ రాము కందుల, జనరల్ మెడిసిన్ ఆంకాలజీ నిపుణుడు డాక్టర్ ప్రవీణ్ చౌదరి, రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ యశ్వంత్ పాల్గొని క్యాన్సర్ వ్యాధుల లక్షణాలు, ముందస్తు జాగ్రత్తలు, ప్రారంభ దశలో గుర్తింపు, ఆధునిక చికిత్స విధానాలపై వివరించారు.సుమారు 200 మంది గ్రామీణ వైద్యులకు ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించి, గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ బాధితులను త్వరగా గుర్తించి సరైన వైద్య సేవలు అందించాల్సిన అవసరాన్ని వైద్య నిపుణులు వివరించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా, పట్టణ స్థాయి కమిటీ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతనంగా జాయింట్ యాక్షన్ కమిటీ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ బి.ఆర్. ఆంజనేయులు ను ఘనంగా సత్కరించారు వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నందగోపాల్, డేవిడ్ రాజు, కోటేశ్వరరావు, సందీప్ కుమార్, అర్జున్ రావు ,జవహర్, పీటర్ హరిప్రసాద్, రాజేష్ ,దుర్గారావు పి.ఎస్.ఐ ఖాన్, రత్తయ్య, దత్తు, శేషగిరి, వాసుదేవ, మూర్తి, దాసు, విజయ సాయి ,ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా - వ్యక్తి మృతి

**బోల్తాపడిన ట్రాక్టర్ను పరిశీలిస్తున్న ఎస్సై రాజేష్**
**ట్రాక్టర్ కింద మృతి చెందిన షేక్ సుభాని**



**సంగం మే 08 (వార్తాప్రభ ప్రతినిధి)** కంకర లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి చెరువులోకి బోల్తాపడిన ఘటనలో వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు సంగం మండలం వంగల్లు గ్రామ సమీపంలో ఈ విషాధకర చోటు చేసుకుంది.తిరువీధిపాడు గ్రామం నుంచి సంగం వైపు కంకరలోడుతో వస్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి చెరువులోకి బోల్తా వడింది.ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ కాశీపాళెంకు చెందిన షేక్ సుభాని (48) మృతి చెందారు. ఘటనపై సమాచారం అందుకున్న సంగం ఎస్సై రాజేష్ సిబ్బందితో కలసి వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని చెరువులో ఉన్న మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# తిరుమల తిరుపతి దేవస్థాన గోసాలకు ఎండు గడ్డి




**కాకినాడ/ జగ్గంపేట: మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సుమారు 400 ఎకరాల విస్తృతంలో ఉన్న నాలుగు గోసాలలకు శ్రీ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్, శ్రీ శ్రీనివాస సేవా ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం160 లారీల ఎండిగడ్డి సరఫరా చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ శ్రీపీఠం పీఠాధిపతి శ్రీ పరిపూర్ణానంద స్వామీజీ మాట్లాడుతూ, భారతదేశంలో ఆవుకు చాలా ప్రాముఖ్యత, విలువ ఉన్నాయని వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని పిలుపునిచ్చారు.భూమాతకు గోమాత ద్వారా ఆహారం లభ్యమవుతుందని తెలుపుతూ,గోవుల వలన ప్రకృతి సమతూల్యత కాపాడవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ,గోవును రక్షిస్తే దాని ద్వారా భూమి రక్షణ పొందుతుందని తెలిపారు.తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడపపడుతున్న నాలుగు గోశాలలకు జగ్గంపేటలో గల శ్రీ శ్రీనివాస సేవా ట్రస్టు మరియు శ్రీ జ్యోతుల నెహ్రూ సేవా ట్రస్టు వారు 160 లారీల పశుగ్రాసాన్ని పంపడం పట్ల వారిని అభినందించారు. ఈ సందర్భంగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, తిరుమల తిరుపతి దేవస్థానం వారు గోసాల నిర్వహణ కమిటీ కన్వీనరుగా, కొనుగోలు కమిటీ కన్వీనరుగా తనను నియమించి నాపై మరింత బహుత్తరమైన బాధ్యతలు అప్ప చెప్పారని తెలిపారు. గోమాత సంరక్షణ అనేది చాలా కష్టతరమైనదని అయినా సరే ఇటువంటి బాధ్యతలు స్వీకరించడం,గోవులకు సేవ చేయడం అనేది పరమేశ్వరుని దయ ద్వారా తనకు లభించిందని తెలిపారు.తిరుమల తిరుపతి దేవస్థానం గోసాలకు పెద్ద మొత్తంలో పశుగ్రాసం అందజేసిన ప్రతి ఒక్కరికి నెహ్రూ కృతజ్ఞతలు తెలియజేశారు.అదే విధంగా గోసాలకు రెండు ఆవులను కూడా వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో గోపూజ లారీలను శ్రీ పరిపూర్ణానంద స్వామీజీ, జ్యోతుల నెహ్రూ, శ్రీ శ్రీనివాస సేవా ట్రస్టు వ్యవస్థాపకులు నిమ్మకాయలు సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# జి.కొండూరు లో 'కిశోరి వికాసం'

**బాల్యవివాహాలు,లింగవివక్షతపై బాలికలకు అవగాహన కల్పించిన సీడీపీవో పుష్పలత**



**జి.కొండూరు: మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో కిశోరి వికాసం కార్యక్రమాన్ని మైలవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు, జి.కొండూరు సెక్టార్ సూపర్వైజర్ డి.జోజి కటాక్షం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించా రు.ఈ సందర్భంగా బాల్యవివాహాలు, లింగ వివక్షత, కిషోరి బాలికల ఆరోగ్య సమస్యలు, అనీమీయాపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు సీడీపీవో కె.పుష్పలత విచ్చేశారు.ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ మే ఒకటో తారీకు నుంచి జూన్ 11 వ తారీకు వరకు జరుగుతుంద ని తెలియజేశారు.బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు,లింగ వివక్షత ఆరోగ్యం,వ్యక్తిగత పరిశుభ్రత,పోషకాహారం తదితర అంశాలపై కిశోరి బాలికలకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఆడపిల్లలు చదువు కుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.అలాగే కిశోరి బాలికలకు బాలల హక్కులు,రక్షణ,పోక్సో చట్టం పై అవగాహన కల్పించారు.బాలికల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధచూపడంతోపాటు బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు వాటినుంచి బాలికలు ఎదుర్కొనే మార్గాలు గురించి పుష్పలత బాలికలకు వివరించారు.పిల్లలకు ఇబ్బంది కలిగించిన, పిల్లల పట్ల ఎక్కడైనా ఏవరైనా అసభ్యంగా ప్రవర్తించిన, టీనేజ్ గర్ల్స్ కి ఎవరైనా సరే తల్లిదండ్రులు బాల్యవివాహం చేయ తలపెట్టిన వెంటనే 1098 నెంబరు కు కాల్ చేసి తెలియ జేయాల్సిందిగా కోరారు.డిసిపియు నుంచి వచ్చిన ప్రొటెక్షన్ ఆఫీసర్ వై.జాన్సన్ ప్రసంగించా రు.ఈ కార్యక్రమంలో వెలగలేరు సెక్టార్ సూపర్వైజర్ అన్నమ్మ,జి.కొండూరు, చెవుటూరు గ్రామ పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలు,కిశోరి బాల బాలికలు పాల్గొన్నారు.

# ఎన్నిసార్లు చెప్పిన అధికారులు తీరు మార్చుకోవడం లేదు

**అధికారులపై మండిపడ్డ ఎమ్మెల్యే బోడె ప్రసాద్.**



**కంకిపాడు మే 8 (వార్తా ప్రభ, ప్రతినిధి)**అధికారులు సీట్లకు పరిమితం కాకుండా గ్రామంలో పర్యటించి, సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని ఎన్నిసార్లు చెప్పిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు, పద్ధతి మార్చుకోకపోతే కఠిన నిర్ణయాలు ఉంటాయని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ హెచ్చరించారు.పెనమలూరు నియోజకవర్గం, కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామంలో బోడె ప్రసాద్ పర్యటించి చేయవలసిన అభివృద్ధి పనులు, గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా బీసీ కాలనీలో గంగానమ్మ గుడి పక్క నుంచి వెళ్లే మురుగునీరు కాలువ పూడికపోయి మురుగునీరు వెళ్ళటం లేదని ఎమ్మెల్యే దృష్టి తీసుకురావడంతో పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించగా నిర్లక్ష్య సమాధానం చెప్పడంతో ఎన్నిసార్లు చెప్పిన మీ తీరు మార్చుకోరా అంటూ రేపటికల్లా సమస్య క్లియర్ చేసి ఫోటోలు పెట్టాలని హెచ్చరించారు. ఎమ్మెల్యే గ్రామంలో సమస్యలు తెలుసుకోవడానికి పర్యటనకి వస్తే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు హాజరు కాకుండా నిర్యక్ష్యంగా ఉండటాన్ని ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలు, డ్రైనేజీ, రోడ్లు వేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ పునాదిపాడు గ్రామంలో చేయవలసిన అభివృద్ధి పనులకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయింపు చేస్తామన్నారు.పునాదిపాడు ప్రధాన రహదారి ఇరుపక్కల ఆక్రమణ గురి కావడంతో కొద్దిపాటి వర్షానికి, నీరు రోడ్లమీద నిలిచి రోడ్డు పూర్తిగా పాడైపోతుంది గడిచిన రెండు సంవత్సరాలలో రోడ్డు మరమ్మత్తులు నిర్వహించిన సమస్య పరిష్కారం కావడం లేదని రహదారికి ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణ పనులు త్వరలో చేపడుతున్నట్లు తెలిపారు. గంగానమ్మ గుడి రోడ్డు, కట్ట రోడ్లను సిసి రోడ్లు నిర్మించడానికి నిధులు కేటాయిస్తున్నామన్నారు.గ్రామంలో మురుగు కాలవ పూడికతీతలు, పారిశుధ్య సమస్యలు పరిష్కరించడంలో పంచాయితీ సిబ్బంది పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు, అధికారులు తీరు మార్చుకోకపోతే భవిష్యత్తులో కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ మోసాలపై కస్టమర్లకు అవగాహన కల్పించాలి -ఎస్ఐ కె. సతీష్ కుమార్

**పోలీస్ స్టేషన్లో బ్యాంకర్లు,బంగారు దుకాణాల యజమానులతో సమీక్ష సమావేశం ఏర్పాటు**





**జి.కొండూరు: మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**డిజిటల్ మోసాలపై కస్టమర్లకు బ్యాంకర్లు అవగాహన కల్పించాలని ఎస్ఐ కె. సతీష్ కుమార్ వెల్లడించారు.స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్రవారం మండల పరిధిలోని బ్యాంకర్లు, బంగారు దుకాణాల యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలోనేరాల నివారణ, బ్యాంక్ ఆవరణలో తీసుకోవలసిన భద్రతా జాగ్రత్తలు, సిసిటివి కెమెరాల పనితీరు, సిసిటివి నిఘాలోని బ్లైండ్ స్పాట్‌ల గుర్తింపు, దృష్టి మళ్లింపు నేరాలు, ఏటిఎం మోసాలు, సైబర్ నేరాలు మరియు డిజిటల్ అరెస్ట్ మోసాల నివారణపై చర్చించారు. వీటిపై బ్యాంక్ కస్టమర్లకు అవగాహన కల్పించా లని, బ్యాంక్ ఆవరణలో అవగాహన ఫ్లెక్సీలను ప్రదర్శించాలని ఎస్ఐ బ్యాంకర్లకు సూచించారు. అమలు చేయవలసిన భద్రతా జాగ్రత్తలకు సంబంధించిన నోటీసులను బ్యాంకర్లకు అందజే శారు.అలాగే బంగారు దుకాణాల యజమానుల తో జరిగిన సమావేశంలో భద్రతా జాగ్రత్తలు, పనిచేసే సిసిటివి కెమెరాల ప్రాముఖ్యత, దొంగతనాలు మరియు ఇతర ఆస్తి నేరాల నివారణ చర్యలపై చర్చించారు.అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే పోలీసులకు తెలియ జేయాలని, పూర్తి సహకారం అందించాలని బ్యాంకర్లు మరియు బంగారు వ్యాపారులను ఎస్ఐ కోరారు.

# నాగేశ్వరావుపేటలో ఉపాధి హామీ కార్మికుల నిరసన కార్యక్రమం...



**కృత్తివెన్ను మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉపాధి సమస్యలపై పని ప్రదేశాల్లో నిరసన కార్యక్రమంలో భాగంగా నాగేశ్వరావుపేట ఆముదలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఉపాధి హామీ కార్మికులతో పని ప్రదేశాల్లో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్మికులు సమస్యలు ప్రధానంగా కొత్తగా తీసుకొచ్చిన పేస్ యాప్ చాలా సమస్యలకు దారితీస్తుంది ఉపాధి కూలీలు పనిచేసిన గాని రకరకాల పద్ధతుల్లో ఫేసియప పడకపోయేటప్పుడికి వారి పనిచేసిన డబ్బులు పడే పరిస్థితి లేదు . నీకు పేస్ యాప్ పడటం లేదు కాబట్టి నువ్వు పనిలోకి రావద్దని ఎఫ్ఎలు మెట్లు చెప్పే పరిస్థితి అందువల్లే ఫేస్ యాప్ ను తొలగించాలని రెండోది రెండు ఫోటోలు మస్తరు విధానం రెండు ఫోటోలు విధానం కూడా ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉదయం పూట చేసి వచ్చిన తర్వాత తిరిగి రెండో ఫోటో కూడా దిగాలంటే ఇబ్బందులతో పనిగా ఉంది ఈ పద్ధతుల్లో అదే కాకుండా పని చేసిన తర్వాత వారాల తరబడి బకాయిలు ఉంటున్నాయి నెలలు తరబడి బకాయిలు ఉంటున్నాయని వెంటనే చెల్లించాలని అలాగే కొత్తగా జాబ్ కార్డు పెట్టుకునే వాళ్ళకి జాబ్ కార్డులు కూడా ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది ఈ సమస్యలపై ఈరోజు రేపు ఉపాధి హామీ పనుల దగ్గర నిలిచిన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం సెక్రెటేరియట్ సభ్యులు నాగిశెట్టి చంద్రశేఖర్ సిఐటియు మండల మండల కన్వీనర్ మాజేటి శివ శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు....

## శ్రీ పార్వతీ సమేత చంద్రమౌళేశ్వర స్వామి విగ్రహ పునః ప్రతిష్ట.

**పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్....**



**కృత్తివెన్ను మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బంటుమిల్లి మండలం చిన తుమ్మిడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పార్వతీ సమేత చంద్రమౌళేశ్వర స్వామి విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కూటమి నాయకులతో కలిపి ధ్వజస్తంభ ప్రతిష్ట కావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ పార్వతీ సమేత శ్రీ చంద్రమౌలేశ్వర స్వామి వారి పరిపూర్ణ కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండి ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండేలా ఆ దేవదేవుడు చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# చేజర్ల మండలంలో రేపు విద్యుత్ అంతరాయం



**చేజర్ల మే 08 (వార్తాప్రభ)** మండలంలో 33/11 కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా రేపు శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. మరమ్మతు పనులు పూర్తయ్యిన వెంటనే విద్యుత్‌ను యథావిధిగా పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని ప్రజలు, వ్యాపారులు, రైతులు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులు సూచించారు. విద్యుత్ అంతరాయం వల్ల కలిగే అసౌకర్యానికి సహకరించాలని కోరారు.

# కిశోరి వికాసమే సమాజ వికాసం



**ఇబ్రహీంపట్నం, మే 8 (వార్తా ప్రభ ప్రతినిధి):** కిశోరి వికాసమే సమాజ వికాసం అనే నినాదంతో గ్రామాల్లో బాలికల సంఘాలను ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి, బంగారు భవిష్యత్ కు కిశోరి వికాసం పునాది వేస్తోందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ లు టి.శివకుమారి, మాధవి అన్నారు. కొండపల్లి క్రాంతి హై స్కూల్, దాములూరు అంగన్ వాడీ కేంద్రాల్లో శుక్రవారం కిశోర వికాసంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌమార బాలికల ఆరోగ్యం, విద్య, భద్రత, సాధికారత ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాల నియంత్రణ, ఆత్మరక్షణ విద్య, బాలికల్లో చైతన్యం పెంచడం లక్ష్యంగా మహిళా శిశు సంక్షేమ శాఖ కృషి చేస్తుందన్నారు. కౌమార బాలికలు శారీరక, మానసిక మార్పులపై అవగాహన కలిగి ఉండాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని సూచించారు. కార్యక్రమాల్లో క్రాంతి హై స్కూల్ ప్రిన్సిపాల్ వి.అమ్మాజీ, ఉపాధ్యాయినులు, అంగన్ వాడీ కార్యకర్తలు పుష్పలీల, మీరాబి, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తులు ఆహ్వానం

**సంగం మండల వ్యవసాయాధికారి వుఖ్యం శశిధర్**

**సంగం మే 08 (వార్తాప్రభ ప్రతినిధి)** వ్యవసాయాంత్రీకరణ పథకం కింద రైతులు వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శశిధర్ సూచించారు. వుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు, మహిళా రైతులకు 50 శాతం రాయితీ, ఇతర రైతులకు 40 శాతం రాయితీ వర్తిస్తుందని తెలిపారు. సంగం మండలానికి 31 స్ప్రేయర్లు, 2 వవర్ టిల్లర్లు, ఒక ట్రైలర్, 2 పవర్ వీడర్లు, 4 ట్రాక్టర్ డ్రాన్ ఇంప్లిమెంట్స్తో పాటు ఒక ట్రాక్టర్ మంజూరైనట్లు వెల్లడించారు. దరఖాస్తుల స్వీకరణకు మే 19 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. మే 23 నుంచి 25 వరకు లాటరీ ప్రక్రియ నిర్వహించి, ఎంపికైన రైతుల కు మంజూరు పత్రాలు అందజేస్తామని చెప్పారు. అనంతరం రైతులు తమ వాటా డబ్బులు చెల్లించిన తర్వాత సరఫరాదారులు పరికరాలను అందజేస్తారని వివరించారు. వ్యవసాయ పరికరాలు అవసరమైన రైతులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని, లేక రైతు సేవా కేంద్రాలు, మండల వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# కాలుష్య నియంత్రణకు చార్జెక్స్ మోటార్ సైకిల్

**కాకినాడలో చార్జెస్ మోటార్ సైకిల్ సేల్స్ యూనిట్ ప్రారంభం**



**కాకినాడ మే 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాలుష్య నియంత్రణకు చార్జెక్స్ మోటార్ సైకిల్ ఎంతో ఉపయోగంగా ఉంటుందని జాషువా గూటం అన్నారు.కాకినాడ సిద్ధార్థ నగర్ ఐఎంఎ హాలు ప్రక్కన చార్జెక్స్ మోటార్ సైకిల్ సేల్స్ యూనిట్ ను శుక్రవారం జాషువా గూటం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లా వాసులకు విద్యుత్ చార్జింగ్ తో నడిచే ఈ చార్జెక్స్ మోటార్ సైకిల్ ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు.ముఖ్యంగా కాలుష్య రహిత నగరంగా తీర్చి దిద్దేందుకు ఈ మోటార్ సైకిళ్ళు చాలా దోహద పడతాయి అని అన్నారు.అనంతరం రిక్కీ గూటం మాట్లాడుతూ 3గంటల పూర్తి చార్జింతో 120 కిలోమీటర్ల దూరం తిరిగొచ్చని ఆయన అన్నారు.అలాగే మద్య తరగతికి అందుబాటులో ఉంటే విధంగా మూడు సంవత్సరాల వారంటీ తో కేవలం 94,999 రూపాయలకే ఈ మోటార్ సైకిల్ అందుబాటులో ఉందన్నారు.మరిన్ని వివరాలకు 9949692995 నెంబర్ సంప్రదించాలని కోరారు.ఈ ప్రారంభోత్సవంలో జయశంకర్,ప్రసాద్, సుధీర్ ,అహ్మద్, రోటరీ ప్రెసిడెంట్ బుజ్జి, బి విజయ్ కుమార్, సీతాపతి తదితరులు పాల్గొన్నారు.

## సిక్కిం -అడ్వెంచర్ క్యాంపు శిక్షణ లో ఏఎన్ఆర్ ఎన్.సి.సి. క్యాడెట్ కు ప్రథమ స్థానం



**గుడివాడ,మే 8 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాల ఎన్.సి.సి. క్యాడెట్ శాయల రవి కిరణ్ 8 ఏప్రియల్ 2026 నుండి 05 మే 2026 వరకు జరిగిన అడ్వెంచర్ సిక్కిం క్యాంపులో తమ కళాశాల ఎన్.సి.సి. క్యాడెట్ పాల్గొని క్రాస్ కంట్రీ పరుగు పందెంలో మొదటి బహుమతి బంగారు పతకం రావడం గర్వకారణమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్.కుమార్ తెలియజేసారు. ఈ శిక్షణ శిబిరంలో (ట్రెకింగ్, రివర్ రాఫ్టింగ్, మౌంటెన్ బైకింగ్, పారాగ్లైడింగ్, క్యాంపింగ్ & బోన్‌ఫైర్, 5 కె. రన్నింగ్ కాంపిటీషన్ మొదలైన వాటిలో శిక్షణలో పాల్గొన్నాడు. రివర్ క్రాసింగ్ లో ఒక వైపు నుండి మరొక వైపుకు తాడు సహాయంతో నదిని దాటడం మరియు ట్రెకింగ్ లో 4,600 మీటర్ల ఎత్తైన పర్వతాన్ని అధిరోహించడం చాలా గొప్ప విషయమని కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్ .కె. ప్రసాద్ మరియు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.ఎస్. అప్పారావు అన్నారు. ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనడం అభినందనీయం అని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఎన్.సి.సి అధికారి లెఫ్ట్ నెంట్ ఎం.డి.నలిం క్యాడెట్ ను అభినందించారు.

## 11న పి.ఎం.నేషనల్ అప్రెంటిస్ షిప్ మేళా !

**గుడివాడ,మే 8 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ షిప్ మేళా ఈనెల 11వ తేదీన కే. బి. ఆర్ గవర్నమెంట్ ఐటిఐ గుడివాడ నందు ఉదయం 10 గంటలకు జరుగునని ప్రిన్సిపాల్ / కన్వీనర్ ఓ. మంజులాదేవి తెలిపారు. ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై అభ్యర్థులను అప్రెంటిస్ గా చేర్చుకోవడం జరుగుతుంది. కావున ఐటిఐ పాస్ అయ్యి అప్రెంటిస్ పూర్తికాని అభ్యర్థులు అన్ని ట్రేడులవారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కావలసి ఉంది. ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరుచున్నాము. అభ్యర్థులు ఈ క్రింది లింకు ద్వారా https://www.apprenticeshipindia.gov.in/mela-registration రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని ప్రిన్సిపాల్ తెలిపారు. సందేహాల నివృత్తి కోసం 08674-295953 నెంబరును సంప్రదించవచ్చని తెలిపారు.

## వేసవిలో చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం



**గుడివాడ,మే 8 (వార్తాప్రభ) :** వేసవిలో ప్రజల దాహార్తి తీర్చిందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరమని కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఏజిఎం మాటూరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, ఆర్‌టిసి సంయుక్త అధ్వర్యంలో స్థానిక ఏలూరురోడ్డు లోని పాత గౌరీశంకర టాకీస్ వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని బ్యాంకు ఏజిఎం మాటూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సహకార బ్యాంకులు పలు సేవా కార్యక్రమాలను అదర్శంగా తీసుకుని దాతలు ముందుకు రావాలన్నారు. వేసవికాలంలో పాదచారులకు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు మరిన్ని మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెయిన్ బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్, ఆర్‌టిసి డియం సునీల్‌కుమార్, సహకారం సంఘల రాష్ట్ర నాయకులు హనుమంతరావు, కెడిసి అధ్యక్షులు మెరుగు మాల బసవపున్నయ్య, భావానీప్రసాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎం, శ్రీనివాస్



**హనుమాన్ జంక్షన్,మే 8 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా లో ప్రతిష్టాత్మకమైన హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా ఎం శ్రీనివాస్ శుక్రవారం ఉదయం పదవి బాధ్యతలు చేపట్టారు. ముందుగా హనుమాన్ జంక్షన్ లోని శ్రీ ఆంజనేయస్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.గతంలో బాపులపాడు మండలం వీరవల్లి పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ గా పనిచేసే పేకాట రాయళ్లను గడగడలాడించారు.త్వరితగతిన కేసుల పరిష్కారంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా ఎస్ పి, విద్యా సాగర్ నాయుడు,కలెక్టర్ బాలాజీ చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతిష్టాత్మకమైన అవార్డు అందుకున్నారు. గన్నవరం ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అనతికాలంలోనే హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ గా నియమించారు. శుక్రవారం ఉదయం బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ హనుమాన్ జంక్షన్ లో పేకాట స్థావరాలపై దాడులు చేసి అరికడతామన్నారు. హనుమాన్ జంక్షన్ లో ప్లైఓవర్ రోడ్ నిర్మించినప్పటికీ ఆక్రమణలు ఎక్కువై ట్రాఫిక్ సమస్య గా మారిందని అన్నారు. జటిలంగా ఉన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తానన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని ఎస్ ఐ శ్రీనివాస్ హెచ్చరించారు. శాంతి భద్రతలే తన ధ్యేయమని అన్నారు. పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ శ్రీనివాస్ ను సిబ్బంది స్వాగతం పలికారు. పలువురు అభినందించారు.



శుక్రవారం శ్రీ కృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కీ॥ శే॥ కాంపల్లి బ్రహ్మయ్య - విజయలక్ష్మి లు మరియు కాంపల్లి రాంబాబు - సరోజ ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు స్థానిక ఏలూరు రోడ్ లోని కర్ల వృద్ధాశ్రమం లో మరియు బేతవోలు లోని శాంతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో బొప్పన సురేష్, బొగ్గరపు తిరుపతయ్య, జాజుల మునీంద్ర, దుర్గాప్రసాద్, హర్ష యాదవ్, జాజుల తాతారావు, జోషిత్ తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ,మే 8 (వార్తాప్రభ) :**

## దేవరకొండ నాగన్న బ్రాహ్మణ అన్నదాన సత్రము కమిటీ ప్రమాణ స్వీకారం





**గుడివాడ,మే 8 (వార్తాప్రభ) :** స్థానిక బంటుమిల్లి రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ దేవరకొండ నాగన్న గారి బ్రాహ్మణ అన్నదాన సత్రమునకు ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీయుత కమిషనర్ వారి ఉత్తర్వుల మేరకు నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం గుడివాడ దేవాదాయ శాఖ తనిఖీ దారు ఉయ్యూరు సుధాకర్ మరియు సంస్థ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావుల సమక్షంలో జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము, ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు విచ్చేసి ఉన్నారు. తొలుత ముఖ్య అతిథులను వేదమంత్రోచరణ ద్వారా మేల తాళములతో పూర్ణకుంభం ద్వారా సదరు సత్రమునకు సాదరముగా స్వాగతం పలికి దుశాలువాతో సత్కరించియున్నారు. వెనిగండ్ల రాము నూతనంగా నియామకమైన ధర్మకర్తల మండల సభ్యులచే ఈప్రమాణ స్వీకార కార్యక్రమంలో నిర్వహించి యున్నారు. తదనంతరం ధర్మకర్తల మండలి సభ్యులలో ఒకరిని చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నుకునే కార్యక్రమాన్ని నిర్వహించి ఉన్నారు. ధర్మకర్తల మండలి చైర్మన్‌గా హోమియోపతి వైద్యులు కెవిఎన్‌బి శర్మ ధర్మకర్తల మండలి సభ్యులుగా దాలిపర్తి దుర్గాప్రసాద్, పరిమి లక్ష్మి శ్రీనివాస రావు, పులవర్తి వర లక్ష్మి, ఉచ్చుల రాజేశ్వరి, కారుమూరి స్వాతి, దసిక హేమలత, విన్నకోట బోసు బాబు, పులిపాలుపుల యల్లయ్య లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి అత్యధిక ప్రతిభ కనబరచిన చి. వట్టెం హర్షితకు సంస్థ తరుపున 5116/-రూ మరియు బ్రాహ్మన సంఘం తరపున 10,000/-నగదు ప్రోత్సాహం ముఖ్య అతిధులు చేతుల మీదుగా అందజేసారని కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం వంద్రపూడి కార్యనిర్వాహన అధికారి పివిఎన్ ప్రసాదరావు, దింట్యాల రాంబాబు, పెద్దు వీరభద్ర రావు, చేకూరు జగన్మోహన్ రావు, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రోత్సహించడం అంటే భవిష్యత్తును వెలిగించడం





**గుడివాడ,మే 8 (వార్తాప్రభ) :** గురువారం సాయంత్రం స్థానిక ఆర్నా స్పోర్ట్స్ అకాడమీ లో రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ సాధారన నెలవారీ సమావేశం నిర్వహించారు. తొలుత క్లబ్ అధ్యక్షుడు వై. నాగేశ్వరరావు మాట్లాడుతూ క్లబ్ ద్వారా ఇప్పటి వరకు నిర్వహించిన సేవా కార్యక్రమాల గురించి సభ్యులకు వివరించారు. అనంతరం ఇటీవల జరిగిన ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల్లో గుడివాడ డివిజన్ ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన "మట్టిలో మాణిక్యాలు" అయిన విద్యార్థులను నగదు ప్రోత్సాహకాలతో సత్కరించారు. ప్రతిభా పురస్కార గ్రహీతలు లో ఏకేటిపి గర్ల్స్ స్కూల్ -అక్షితకు (592 మార్కులు) రు. 5వేలు, గవర్నమెంట్ గర్ల్స్ స్కూల్ -అమృత వర్షి (591 మార్కులు) కు రు. 3వేలు అలాగే ఏకెటిపి స్కూల్ షేక్ జాస్మిన్ (590 మార్కులు) కు రు. 2వేలు అలాగే జడ్‌పిహెచ్‌ఎస్, నందివాడ -ప్రణీత (590 మార్కులు) కు రు. 2వేలు నగదు బహుమతులతో సత్కరించారు. అలాగే కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న రొటేరియన్ ఎన్ వై మాధవ్ కుమార్‌ని క్లబ్ తరపున ఘనంగా సత్కరించారు. ఈ క్రమంలో అవార్డు అందుకున్న విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలు సాధించే దిశగా మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో నగదు బహుమతులను అందించిన దాతలు నర్రా మాధవ్ కుమార్, యలమంచిలి నాగేశ్వరరావు, ఎం చిన్న కుమారి లు మరియు క్లబ్ కార్యదర్శి జి. కిరణ్ బాబు, టి.ఎన్ రాజశేఖర్, ఎన్‌వై మాధవ్ కుమార్, వి రామకృష్ణ, కె.వెంకటేశ్వరరావు, బి. శంకరరావు, పి రామకృష్ణ, ఏ. మహాదేవ దేశాయ్, ఏ. మారుతీ కుమార్, బి.జ్యోతీశ్వరరావు, కె. శ్రీనివాసరావు, విడిఎస్ శంకర్ లు ఉపాధ్యాయులు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట ఎరువులతో-రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవచ్చు - ఏడిఏ. ఎన్.మోహన్ రావు





**గుంటూరు,మే 8 (వార్తాప్రభ) :** భూసారాన్ని కాపాడే బాధ్యత రైతులందరి మీద ఉందని గుంటూరు రెగ్యులర్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్. మోహన్ రావు అన్నారు, శుక్రవారం ఫిరంగిపురం మండలంలోని నుదురుపాడు గ్రామంలో భూమాతను అధిక ఎరువుల బారి నుండి రక్షించడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో దాత్రి మాత బచావో అభయాన్ కార్యక్రమం పై రైతు సోదరలకు అవగాహన సదస్సు లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తొలకరి వర్షాలు కురవకముందే సేంద్రియ ఎరువులైన పశువుల ఎరువు, వానపాముల ఎరువు లాంటి సేంద్రియ ఎరువులను భూమిలో వేసుకొని కలియదున్నటం వలన భూసారం పెరగడమే కాకుండా రసాయనక ఎరువులను గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు, ప్రస్తుతం పశువుల ఎరువు వానపాముల ఎరువు తగు మోతాదులో దొరకని కారణంగా, పచ్చిరొట్ట ఎరువులైన జనుము, జీలుగా, పిల్లి పెసర లాంటి పచ్చిరొట్ట విత్తనాలు తొలకరి వర్షాలు పడిన వెంటనే చల్లుకుని మొలకెత్తిన తర్వాత 40-45 రోజుల పూత దశలో వాటిని భూమిలో కలియదున్నాలని తెలిపారు ,దీనివల్ల భూసారం పెరగటమే కాకుండా నీరు నిలుపుదల సామర్థ్యం నేలకు పెరుగుతుందని తెలిపినారు, అదే కాకుండా రసాయనిక ఎరువులు అధికముగా వాడడం వలన సూక్ష్మధాతు లోపాలు మరియు చీడపీడలు అధికంగా ఆశిస్తాయని, ఈ పచ్చిరొట్ట ఎరువుల వాడకం వలన రైతులు రసాయన ఎరువులను తగ్గించి వాడుకోవచ్చునని, అలాగే పచ్చిరొట్ట ఎరువులు వాడటం వలన సూక్ష్మధాతు లోపాలను, కొంతవరకు చీడ పీడలు కూడా నివారించుకోవచ్చునని తెలిపినారు, రసాయనిక ఎరువులు వాడుకునేటప్పుడు కూడా రైతులు విచ్చలవిడిగా యూరియా లాంటి నత్రజని ఎరువులను అధికముగా వాడుట వలన పైర్లు పచ్చగా కనపడతాయి కానీ వెంటనే చీడపీడలకు లోను అవుతాయన్నారు. భాస్వరం ఎరువులను అందరూ అన్ని రకాల పంటలకు దుక్కి మరియు దమ్ములో మాత్రమే తీసుకోవాలని, తరువాత వేసిన ఎడల అది పనిచేయకపోగా జింకు లోపాన్ని కలిగిస్తుందని తెలిపినారు, అలాగే పంట ఉత్పత్తుల నాణ్యత పెంచడం కొరకు కచ్చితంగా పొటాష్ ఎరువు సూచించిన మోతాదు మేరకు రెండు దఫాలుగా వాడుకోవాలని తెలిపినారు. అలాగే ప్రకృతి వ్యవసాయాన్ని కూడా రైతులు ప్రోత్సహించాలని తెలిపినారు, అందులో భాగంగా వ్యవసాయ శాఖ అందించు 20 రకాల విత్తనాల పి ఎం డి ఎస్ కిట్టును తొలకరి పడినప్పుడు భూమిలో వెదజల్లుకొని 30 రోజుల వ్యవధిలో దానిని పొలంలో కలియదున్నాలని తెలిపినారు, ఈ పిఎండిఎస్ కిట్టులు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రాలలో 15 కేజీల సంచి 1500 రూపాయలకు దొరుకుతుందని తెలిపినారు, అలాగే ప్రకృతి వ్యవసాయం లో వాడే బీజామృతం, ఘనజీవామృతం ద్రవ జీవామృతం వాడడం వలన కూడా గణనీయంగా ఎరువులు తగ్గించుకోవచ్చునని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి శ్రీమతి జే.వాసంతి మాట్లాడుతూ రైతులు అవసరం మేరకే యూరియాను వాడాలని, పైరు మొత్తం మీద మూడు సార్లే యూరియాని వాడాలని చెప్పారు, రైతులు ఫార్మర్ యాప్ ని తమ ఆండ్రాయిడ్ ఫోన్ లలో ఇన్స్టాల్ చేసుకుని సమస్త వ్యవసాయ సమాచారాన్ని పొందవచ్చునని తెలిపారు, ప్రతి ఒక్కరైతు ఫార్మర్ ఐడి ని పొందవలెనని తెలిపారు, ఈ ఖరీఫ్ లో ఎరువులకి ఎటువంటి కొరత లేదని, రైతులందరూ తమ పట్టాదారు పాసు పుస్తకాలతో, పంటలు వేయగానే, విడతలు వారీగా ఎరువులు తీసుకొనవచ్చునని తెలిపారు, అనంతరం వ్యవసాయ సహాయ సంచాలకులు యన్. మోహనరావు ఆధ్వర్యం లో వ్యవసాయ సిబ్బంది ఫిరంగిపురం గ్రామంలోని మన గ్రోమోర్ కేంద్రన్ని తనిఖీ చేసి, సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు, మన గ్రోమోర్ సిబ్బంది రైతుల దగ్గర పాసు పుస్తకాల జెరాక్స్ కాపీలు తీసుకుని విడతలవారీగా ఎరువులు ఇవ్వాలని చెప్పారు, ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ సుభాని, వి ఏ ఏ సాంబశివరావు రైతు సోదరులు పాల్గొన్నారు

## కొండలమ్మ కపతో గుడివాడ మరింత అభివృద్ధి చెందాలి

- గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
- వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో 14 షాపుల కాంప్లెక్స్ ప్రారంభం
- దాతల సహకారంతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
- అమ్మవారికి ప్రత్యేక పూజలు -- వేద పండితుల ఆశీర్వచనం పొందిన ఎమ్మెల్యే
- దేవాలయాల అభివద్ధిలో దాతల భాగస్వామ్యం అభినందనీయం:ఎమ్మెల్యే రాము



**గుడ్లవల్లేరు,మే 8 (వార్తాప్రభ) :** మండలంలోని వేమవరంలో మహిమాన్వితమైన శ్రీ కొండలమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. అమ్మవారి కపతో గుడివాడ మరింత అభివద్ధి చెందాలని ఆయన అమ్మవారిని ప్రార్థించారు. కష్ణాజిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుడ్లవల్లేరు మండలం వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన 14 షాపుల షాపింగ్ కాంప్లెక్స్ భవనాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే రాము శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దివ్య అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా విరాజిల్లాలని ప్రార్థించారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనాలు అందించగా, ఆలయ సంప్రదాయం ప్రకారం దేవాదాయ శాఖ అధికారులు ప్రసాదాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ, 'దేవాలయాలు మన సంస్కతి, సంప్రదాయాలకు నిలయాలన్నారు. అమ్మవారి సన్నిధిలో ఈ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. దేవాలయాల అభివద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ,ఇందులో దాతల భాగస్వామ్యం అభినందనీయమన్నారు. 14 దుకాణాల నిర్మాణానికి సహకరించిన దాతలందరికీ అమ్మవారి కప ఎల్లప్పుడూ ఉంటుంది' అని అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, నియోజకవర్గంలో దేవాలయాల అభివద్ధికి ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఏపీ ఎస్డబ్ల్యూసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి,కొండలమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ ఈడే మోహన్, దేవస్థానం ఈవో ఆకుల కొండలరావు, గుడ్లవల్లేరు మండల టిడిపి అధ్యక్షుడు పోలవరపు వెంకటరావు, టిడిపి నాయకులు సాయన పుష్పవతి ,వల్లభనేని రంగబాబు, కొడాలి రామరాజు, వీరమాచనేని శివప్రసాద్, వెనిగళ్ళ నాగేశ్వరరావు, మళ్లీపెద్ది సుబ్రమణ్యం,ఈఇ ఆంజనేయులు, పామర్తి సత్తిబాబు, గరికిపాటి బ్రదర్స్, పిచ్చేశ్వరరావు, పెన్నేరు రమేష్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తోట చిన్నారి, అడపా బాబి, చిట్టి బొమ్మ రాజు, తోట మల్లికార్జునరావు, నవాబు, రామారావు, కంచర్ల ప్రకాష్, బొల్లా శివ, సాయి, చిట్టిబాబు, ముత్రాల నరేష్, బాగోలు అనిల్,దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నదానం కు రూ.20,116/- విరాళం



**పెనుగంచిప్రోలు,మే 8 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం కు ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి గ్రామ వాస్తవ్యులు పెదర్ల శ్రీనివాసరావు రాజేశ్వరి దంపతులు వారి కుమారుడు హర్షిత్ కుమార్ పేరుపై శ్రీ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు 20,116 రూపాయలు విరాళంగా ఆలయ ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ చుంచు రమేష్ బాబు ఆలయ సూపర్నెంట్ లక్ష్మణ్ సమక్షంలో అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థప్రసాదములు అంద చేశారు.

## ఆయన వైద్య సేవలు మరువలేనివి కంచర్ల ముత్య ప్రసాద్..



**తిరువూరు,మే 8 (వార్తాప్రభ) :** తిరువూరు జయ కృష్ణ హాస్పిటల్ అధినేత ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరావు తిరువూరులో ఆయన వైద్య సేవలు ప్రారంభించి పది వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రముఖ న్యాయవాది ఆర్యవైశ్య ప్రముఖులు ఏఎంసీ మాజీ చైర్మన్ కంచర్ల ముత్య ప్రసాద్ వన్ టీవీ రిపోర్టర్ ఏ పీ ఎం పి ఏ జిల్లా ఉపాధ్యక్షుడు గోపి డాక్టర్ నాగేశ్వరావుని హాస్పటల్లో కలిసి శాలువా కప్పి కేక్ కట్ చేయించి ఘనంగా సత్కరించి ఆయనకు అభినందనలు తెలియజేశారు అనంతరం ముత్య ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ నాగేశ్వరావు ఈ ప్రాంతంలో వైద్య సేవలు ప్రారంభించి 10 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు ముందుగా అభినందనలు తెలియజేశారు ఆయన మాట్లాడుతూ డాక్టర్ నాగేశ్వరరావు హాస్పటల్ ప్రారంభించిన నాటి నుండి అలుపెరగని శ్రామికుడిలా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు ఇటువంటి డాక్టర్ గారు మనకు అందుబాటులో ఉండటం మన అదృష్టం ముఖ్యంగా వాళ్ల అమ్మ నాన్న జయమ్మ కృష్ణయ్య పేరు మీద హాస్పటల్ స్థాపించడం జన్మనిచ్చిన వారికి మాతృదేవతలకు ఆయన ఇచ్చిన గౌరవం పేద వారికి అందుబాటులో వైద్య సేవలు అందిస్తున్నారు ఈ ప్రాంతంలో ఆయన అందిస్తున్న వైద్య సేవలు వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవాలని పేదవారిపట్ల ఆయన చూపే ప్రేమ అభిమానులు ఎన్నటికీ తరగని చెరగని ముద్ర వేసుకున్నారని ముత్య ప్రసాద్ గారు తెలియజేశారు

## అనుమతులు ఒకచోట.... వసూ ల వేరేచోట

- శ్రీ తిరుపతమ్మ భక్తులను నిలువు దోపిడీ చేస్తున్న కొందరు వ్యాపారులు
- అక్రమార్కులకు అండగా నిలుస్తున్న కొందరు దేవస్థానం అధికారులు....?



**పెనుగంచిప్రోలు, మే 8 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం వద్ద శుక్రవారం నాడు కొందర వ్యాపారులు ధనాపేక్ష భక్తులను దోపిడీ కీ గురి చేస్తుంది. ప్రధానంగా ఆలయ వద్ద వాహనాలు నిలుపుకునేందుకు దేవస్థానం వారు చూపించిన ప్రదేశంలో మాత్రమే వాహనదారుల వద్ద డబ్బులు వసూలు చేయాల్సి ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా ప్రధాన రహదారులను వద్ద అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ముఖ్యంగా సత్రాలు వైపు వెళ్లే వాహనాలకు డబ్బులు వసూలు చేసే హక్కు లేనప్పటికీ శుక్రవారం, ఆదివారం ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి భక్తుల వద్ద నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి ఈ అక్రమ వసుళ్ళపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కూడా వ్యాపారులకే కొందరు అధికారులు వత్తాసు పలుకుతున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఈ అక్రమంగా వసూలను అరికట్టి దోపిడీకి గురవుతున్న భక్తులను కాపాడాలని పలువురు గ్రామ పెద్దలు, ప్రజలు కోరుతున్నారు.

## జి.కొండూరు కెడిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

- మొదటిరోజు మజ్జిగ పంపిణి



**జి.కొండూరు,మే 8 (వార్తాప్రభ) :** స్థానిక కెడిసిసి బ్యాంక్ ఆధ్వర్యం లో శుక్రవారం బ్యాంక్ ఆవరణలో చలివేద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మొదటిరోజు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ కరిముల్లా, మేనేజర్ కాలేశ్వరి, ఏఎంసీ మాజీ చైర్మన్ వుయ్యూరు వెంకట నరసింహారా వు, 8 సహకార సంఘాల చైర్మన్లు,సెక్రటరీలు, ఎడిసిసి బ్యాంకు సూపర్వైజర్ ఎన్.కోటేశ్వర రావు, దుర్గారావు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సి టాపర్ లకు నగదు పారితోషికలు అందజేత....





**కృత్తివెన్ను,మే 8 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంఘమూడి లో శుక్రవారం ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షలలో మండల ప్రథమ ద్వితీయ తృతీయ చతుర్ధ స్థాయిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు చెరుకుమిల్లి గ్రామానికి చెందిన జనసేన నాయకులు పమిడికొండల ఆంజనేయులు ఆయన కుమారుడు రవి కిరణ్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన చిన పాండ్రాక విద్యార్థిని మొహజుబీన్ కు 25000 ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన చిన గొల్లపాలెం విద్యార్థిని పువ్వాడ నాగశ్రీ కి 15000 తృతీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన నడికుడిది రాజకుమార్ కు 10000 చతుర్ధ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెపాలెం విద్యార్థిని తిరుమాని శాంభవి కి 5000 నగదు బహుమతిని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు పీఏ గరికపాటి శివ చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు కార్పొరేషన్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత సాధించడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒడుగు తులసిరావు జిల్లా అధికార ప్రతినిధి కూనసాని చిన్నా మండల అధ్యక్షులు నాగిడి చెన్నకేశవరావ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమల శెట్టి చంద్రమౌళి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్యప్రకాష్,ఎంఈఓ 1 మహమ్మద్ అన్వర్ జానీ,ఎం ఈ ఓ 2ఎస్ కె డి వి ప్రసాదరావు దేవస్థానం చైర్మన్ చెకురి వెంకట్రావు మండల ప్రధాన కార్యదర్శి కొండ మాజీ నీటి సంఘం అధ్యక్షులు నడికుదిటి ఆంజనేయులు స్థానిక నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు....

## వీరవల్లి అంగన్వాడి సెంటర్ నందు కిషోర్ వికాసం కార్యక్రమం



**హనుమాన్ జంక్షన్,మే 8 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి సెక్టార్ నందు గల వీరవల్లి అంగన్వాడి సెంటర్ నందు కిషోర్ వికాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మే ఒకటి నుండి జూన్ 9 వరకు జరిగే కిషోర్ వికాసం ప్రోగ్రాంలో భాగంగా వీరవల్లి సెంటర్ నందు కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యమేళా మరియు రక్తహీనతపైఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. రక్తహీనత వల్ల కలిగే అనారోగ్యం గురించి బాలబాలికలకు వివరించడం జరిగింది. వాళ్ళు తీసుకోవాల్సిన ఆహారం గురించి వివరించారు. అదేవిధంగా 11 నుండి 18 సంవత్సరాల ఆడపిల్లలను సఖి గ్రూపులుగాను అదే విధంగా మగపిల్లలను యువ గ్రూపులుగాను ఏర్పాటు చేయడంజరిగినది . రక్తహీనత రాకుండా మంచి పోషకాహారం తీసుకోవాలని బాలబాలికలకు తెలియజేశారు. అదేవిధంగా జీవన నైపుణ్యాలు విద్యా ,సంపూర్ణ ఆరోగ్యం ,పరిశుభ్రత పోషకాహారం, బాల్య వివాహాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమమునకు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఝాన్సీ రాణి, ఎంఎస్ కే వందనా, అంగనవాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# గొంతు ఎండుతున్నా పట్టించుకోరా..?

## కట్టుబడిపాలెంలో దాహం కేకలు పెడుతున్న గ్రామస్తులు

- 15రోజులుగా గ్రామానికి నిలిచిపోయిన మంచినీటి సరఫరా
- గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎదుట గగ్గోలు పెట్టిన గ్రామ ప్రజలు:
- మినరల్ వాటర్ పైనే ఆధారపడుతున్న 700 లకు పైగా కుటుంబాలు
- గ్రామంలో ఏళ్ల తరబడి పనిచేయని చేతి పంపులు
- 16 చేతి పంపులకు గాను పనిచేసేవి మూడు మాత్రమే అంటున్న మహిళలు
- మంచినీటి కుళాయిలకు మోటార్లు బెడద
- పట్టించుకోని పంచాయితీ అధికారులు



మంచినీటి కుళాయి వద్ద ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు



**జి.కొండూరు,మే 8 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలని చెబుతుంటే అవేమి పట్టించుకోకుండా కొంతమంది అధికారు లు మాత్రం తాగునీటి సమస్యకు కారణమవు తున్నారు.ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండల పరిధిలోని కట్టుబడిపాలెం గ్రామప్రజలు దాహం కేకలు పెడుతున్నారు.గత 15 రోజులుగా గ్రామానికి కృష్ణ వాటర్ సరఫరా నిలిచిపోయింది. దీంతో గ్రామంలో 700లకు పైగా కుటుంబాల ప్రజలు త్రాగునీటి ఎద్దడితో ఇబ్బంది పడుతున్నారు.గుక్కెడు నీటి కోసం అల్లాడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.పశువుల కు కూడా నీరు దొరక్క ఇబ్బందిగా ఉందని రైతులు గగ్గోలు పెడుతున్నారు.అయినా అధికారులకు చీమ కొట్టినట్లైనా లేదని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో నిరుపయోగంగా ఉన్న చేతిపంపులు గ్రామంలో గేదలకు కట్టుకొయ్యలుగా మారాయి.జలజీవన్ మిషన్ పథకం ముందుకు కదలకపోవడం, చేతి పంపులు పనిచేయకపోవడంతో గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉంది.

**గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎదుట గగ్గోలు పెట్టిన గ్రామ ప్రజలు:** త్రాగునీటి ఎద్దడిని తట్టుకోలేక గ్రామ ప్రజలు శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లి పంచాయతీ కార్యదర్శి రామచంద్రరావు ఎదుట గగ్గోలు పెట్టారు.ఎన్ని రోజులు మంచినీళ్లు ఇవ్వకుండా ఉంటారని ప్రశ్నించారు.ఎండాకాలంలో మంచినీళ్లు లేకుండా మమ్మల్ని ఇబ్బంది పెడతారా? అని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో ఒకటో వార్డులో ఎంతో కాలంగా మంచినీటి పైపులైను ఏర్పాటు చేయండి అని అడుగుతున్నా పట్టించుకోవడం లేదని, తీవ్ర మంచినీటి ఎద్దడిని ఎదుర్కొంటు న్నామని ఆ వార్డు ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.గతంలో ఎప్పుడూ ఇలా ఇబ్బంది పడలేదన్నారు. పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు నీటి సమస్యపై మొరపెట్టుకున్నా స్పందించిన దాఖలాలు లేవంటున్నారు.

**మినరల్ వాటర్ పైనే ఆధారపడుతున్న 700 లకు పైగా కుటుంబాబు:** గత 15 రోజులుగా గ్రామంలో కృష్ణా వాటర్ సరఫరా నిలిచిపోవడంతో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడింది.చేసేదిలేక గ్రామ ప్రజలు మినరల్ వాటర్ కొనుక్కొని తాగాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామంలో 700 లకు పైగా కుటుంబాలు పక్క గ్రామాల నుంచి ఆటోలో వస్తున్న మినరల్ వాటర్ పైనే ఆధారపడు తున్నారు.20 లీటర్ల కూలింగ్ క్యాను రూ.40లు,నాన్ కూలింగ్ క్యాను రూ. 15 లకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని, త్రాగునీటికే నెలకు వేలకు వేలు తగలేస్తున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**చేతి పంపులు ఉన్నా నిరుపయోగమే:**
**–జెల్లా కుమారి, కట్టుబడిపాలెం గ్రామం.**



గ్రామంలో 16 చేతి పంపులు ఉన్నాయని చెబుతున్నారు. కానీ మూడు పంపులు మాత్రమే పనిచేస్తున్నాయి.వాటిలో కూడా సరిగ్గా నీళ్లు రావడం లేదు. పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు.కొన్ని చేతిపంపులు పూర్తిగా శిథిలమయ్యాయి.వాటికి మరమ్మత్తులు చేయడంలేదు.గ్రామంలో పట్టించుకున్న నాధుడు లేడు.

**కుళాయిలకు మోటార్ల బెడద ఎక్కువయ్యింది:**
**–గట్టు పూర్ణచంద్రరావు, కట్టుబడిపాలెం.**



గ్రామంలో మంచినీటి కుళాయిలకు మోటర్లు బెడద ఎక్కువయ్యింది. కుళాయిలకు మోటర్లు పెట్టడం వల్ల మిగతా వారికి మంచినీరు అందడం లేదు. రోజు విడిచి రోజు మంచినీళ్లు వదులుతు న్నారు. మంచినీళ్లు వదిలినప్పుడు మోటర్లు ఆడకుండా రోడ్డుకు ఒకవైపు కరెంటు తీస్తున్నా రు.రోడ్డుకి రెండో వైపు మంచినీటి కుళాయిలకు మోటర్లు ఆడుతున్నప్పటికీ కరెంటు తీయడం లేదు. ఇది ఎక్కడ చోద్యమో అర్థం కావడం లేదు.

**గ్రామంలో చేతిపంపులకు మరమ్మతులు చేపట్టాలి:**
**–బుస్సు కుమారి, కట్టుబడిపాలెం**



గ్రామంలో నిత్యవసరాలకు వాడుకోవడానికి నీళ్ల లేవు, కనీసం పాడైపోయిన చేతిపంపులకు మరమ్మత్తులు చేపట్టాలి.అలాగే అవసరమైన చోట కొత్తగా చేతి పంపులు ఏర్పాటు చేయాలి. ఎండాకాలంలో ప్రజలను ఇలా ఇబ్బంది పెట్టడం సరికాదు. రోజుల తరబడి మంచినీళ్లు ఇవ్వకపోతే ఏం తాగి బతకాలి.ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు హడావిడి చేయడం తప్పా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కట్టుబడి పాలెంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**మంచినీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు చేపట్టాం:**
**–గ్రామపంచాయతీ కార్యదర్శి రామచంద్రరావు ను వివరణ**

కడిబడి పాలెంలో మంచినీటి సమస్యపై గ్రామపంచాయతీ కార్యదర్శి రామచంద్రరావు ను వివరణ కోరగా... అందుకు ఆయన సమాధానం ఇస్తూ గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారా నికి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మంచినీటి పైప్ లైన్ నిర్మాణానికి ఏప్రిల్ నెలలో రూ. 2.50 లక్షలు టెక్నికల్ శాంక్షన్ అయ్యాయని త్వరలో కాంట్రాక్టర్ పనులు మొదలు పెడతార న్నారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

- దశాబ్దాల సేవలకు గౌరవమిచ్చి ప్రభుత్వం పెద్ద మనసు పెట్టాలి
- అడిషనల్ క్వాంటం పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి
- ఏపీ ఎన్‌జీజీవో జిల్లా అధ్యక్షుడు డి. సత్యనారాయణరెడ్డి





**విజయవాడ,మే 8 (వార్తాప్రభ) :** ప్రభుత్వ సేవలో దశాబ్దాలపాటు నిబద్ధతతో పనిచేసిన పెన్షనర్ల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఏపీ ఎన్‌జీజీవో జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగ జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన పెద్దల పట్ల ప్రభుత్వం మరింత మానవీయ దృక్పథంతో వ్యవహరించి, వారి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఏపీ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఎన్‌టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం శుక్రవారం గాంధీనగర్‌లోని తాలూకా కార్యాలయం కాంపౌండ్‌లోని పెన్షనర్ హాల్‌లో ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గ అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్‌జీజీవో జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలు అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు. వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత ఎంతో కీలకమని పేర్కొంటూ, పెన్షనర్లకు సంబంధించిన అడిషనల్ క్వాంటం పునరుద్ధరణ అంశాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో పరిగణించాలని సూచించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను వెంటనే విడుదల చేసి, పెన్షనర్ల ఆర్థిక ఇబ్బందులను తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో పీఆర్‌సీ కీలకమని పేర్కొంటూ, పీఆర్‌సీ కమిషనర్‌ను వెంటనే నియమించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం పెన్షనర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక, వైద్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకోవాలని సత్యనారాయణరెడ్డి కోరారు. ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెన్షనర్లకు వైద్య సేవలు మరింత అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని.. ప్రస్తుతం ఉన్న వైద్య ఖర్చుల రీయింబర్స్‌మెంట్ పరిమితి రూ.2 లక్షలు సరిపోవడం లేదని, దానిని కనీసం రూ.5 లక్షలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా హెల్త్ కార్డుల ద్వారా అన్ని ఆసుపత్రుల్లో పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందేలా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. పెన్షనర్ల సంక్షేమం కోసం సంఘాలు ఐక్యంగా పనిచేయాలని, ప్రభుత్వానికి తమ సమస్యలను సమర్థవంతంగా తెలియజేస్తూ సాధికారత దిశగా ముందుకు సాగాలని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని అభినందనలు తెలిపారు. కొత్త కార్యవర్గం పెన్షనర్ల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తూ, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ దృష్టిని ఆకర్షించేలా పనిచేయాలని ఆకాంక్షించారు.

**నూతన కార్యవర్గమిదే..** అధ్యక్షునిగా జి.నారాయణరావు, సహాధ్యక్షునిగా ఎం.రాధాకృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా బి.విష్ణువర్ధన్‌రావు, కోశాధికారిగా వి.నాగమల్లేశ్వరరావు, ఉపాధ్యక్షునిగా వీసీ మహానంది, జె.రాజారావు, కె.సుభాష్‌చంద్రబోస్, సీహెచ్‌వీఎస్ సూర్యనారాయణరాజు, హుస్సేన్ అహ్మద్, ఎస్ఎస్ శర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి.వెంకటరావు, జాయింట్ సెక్రటరీలుగా ఎన్.ఫణికోటేశ్వరశర్మ, ఎం.సాంబశివరావు, ఎన్.బాబూరావు, వి.నరసింహమూర్తి, టి.పార్థసారథిరావు, జీడీ శంకరరావులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి జి.ప్రభుదాస్ తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఎన్‌జీజీవో జిల్లా సహాధ్యక్షుడు వీవీ ప్రసాద్, కార్యదర్శి పి.రమేష్, కార్యవర్గ సభ్యులు బి.సతీష్ కుమార్, బీవీ రమణ, సీహెచ్ మధుసూధనరావు, విద్యాసాగర్, నగర శాఖ అధ్యక్షకార్యదర్శులు సీవీఆర్ ప్రసాద్, షేక్ నజీరుద్దీన్, కార్యవర్గ సభ్యులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

# రూ.10 లక్షల మంచినీటి పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన

- ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ,మే 8 (వార్తాప్రభ) :** స్థానిక కాకాని నగర్‌లో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నాయకులతో కలిసి 15వ ఫైనాన్స్ నిధుల ద్వారా మంజూరైన రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న మంచినీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఎటువంటి తాగునీటి ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన మంచినీటిని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కాకాని నగర్ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని ఈ పైప్‌లైన్ పనులను చేపట్టడం జరిగిందన్నారు.అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్న ఆమె, ప్రతి వార్డులో సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల డైరెక్టర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు ప్రాంతీయ ప్రజలు పాల్గొన్నారు.



# ఆపదలో అండగా... సేవల్లో మిన్నగా రెడ్‌క్రాస్

- అవసరంలో ఆదుకునే చేయి... రెడ్‌క్రాస్ సేవా స్ఫూర్తి
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ







**విజయవాడ,మే 8 (వార్తాప్రభ) :** సమాజంలో ఆపద సమయంలో ముందుండి సేవలు అందిస్తూ మానవత్వానికి ప్రతీకగా నిలుస్తున్న సంస్థ రెడ్‌క్రాస్ అని, అవసరంలో ఉన్నవారికి అండగా నిలబడటం, విపత్తుల సమయంలో సాయం అందించడం, రక్తదానం వంటి కార్యక్రమాల ద్వారా రెడ్‌క్రాస్ విశిష్ట సేవలు అందిస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా మానవతా సేవలకు ప్రతీకగా నిలిచిన రెడ్‌క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనాంట్ జయంతి సందర్భంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ వేడుకలు విజయవాడలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు, రోడ్డు ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. సమాజంలో మానవత్వాన్ని నిలబెట్టే సంస్థగా రెడ్ క్రాస్ విశేష పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా రక్తదాన శిబిరాలు, వైద్య సేవలు, పేదలకు సహాయం వంటి కార్యక్రమాల ద్వారా ఎంతో మందికి అండగా నిలుస్తోందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ డా. జి.సమరం మాట్లాడుతూ యువతలో రక్తదానంపై అవగాహన పెంచుతున్నట్లు తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని ఆరోగ్య శిబిరాలు, ప్రాథమిక చికిత్సకు సంబంధించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వైస్ ఛైర్మన్ డా. వెలగా జోషి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలు కేవలం వైద్యరంగానికే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను పెంపొందించే దిశగా కొనసాగుతున్నాయని అన్నారు. కార్యదర్శి చిట్టిబాబు సంస్థ చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ కనకారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, రెడ్ క్రాస్ వాలంటీర్లు, వైద్య సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు. రక్తదానం, మానవతా సేవల ప్రాముఖ్యతను తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188